




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 05, ఫిబ్రవరి 2026


## అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

2 లో..

- భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలి
- ప్రజా దరఖాస్తుల పరిష్కారంపై వివిధ శాఖల మండల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఎర్రుపాలెం, సూర్య (మేజర్ న్యూస్ ) ప్రజా దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల ఎర్రుపాలెం మండల స్థాయి అధికారులతో ప్రజా దరఖాస్తుల పరిష్కారం, అభివృద్ధి పనుల పూర్తిపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు.

## ద్విముఖ పోటీలో సిపిఐదే ఘన విజయం

- ఎర్ర జెండాతోనే సమస్యలకు పరిస్కారం
- సిపిఐ అభ్యర్థులకు ఘనవిజయాన్ని అందించండి
- అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కార్పొరేషన్ ఎన్నికల్లో పునరావృతం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) - కొత్తగూడెం కార్పొరేషన్ జరుగుతున్న ద్విముఖ పోటీల్లో సిపిఐదే ఘనవిజయమని, ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా కొత్తగూడెం కార్పొరేషన్'ను సిపిఐకి అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు.



2 లో..

## కాంగ్రెసోళ్లు నకిలీగాళ్ళు

2 లో..

- అభయ హస్తం కాదు దుర్మార్గ హస్తం
- మూడు రాష్ట్రాల నుండి రోజుకి 57 కోట్లు ఢిల్లీకి
- బి ఆర్ ఎస్ ,కాంగ్రెస్ కుటుంబాల కోసమే రాజకీయం
- మాజీ ఎమ్మెల్యే మాచినేని ధర్మారావు ఘాటు వ్యాఖ్యలు
- కొత్తగూడెం కార్పొరేషన్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం
- సింగరేణిని బతికిస్తుంది మోడీ ప్రభుత్వమే



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) – కొత్తగూడెం పాల్వంచ కార్పొరేషన్ అభివృద్ధి ఒక బీజేపీతోనే సాధ్యమని త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిజెపి పార్టీ హన్మకొండ మాజీ ఎమ్మెల్యే, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ ధర్మారావు స్పష్టం చేశారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండలంలోని హమాలీ కాలనీ లోని శ్రీ రామ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దోపిడీ దారుల పార్టీ కాంగ్రెస్ పార్టీనని ,కుటుంబాల పార్టీ బి ఆర్ ఎస్ పార్టీనని,పార్టీ పేరులతో స్వలాభాల కోసమే పనిచేసే వీరంతా నకిలీగాళ్లేనని ఘాటుగా వ్యాఖ్యానించారు .

## పాల్వంచకు పండుగొచ్చింది

- ఎవరెన్ని కుట్రలు చేసినా కార్పోరేషన్ ఎన్నికలను అడ్డుకోలేరు
- సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించండి.
- ఆరునూరైన ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి తీరుతా
- కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కూనంనేని

2 లో..



పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) – కొందరు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం పాతికేళ్లుగా పాల్వంచలో స్థానిక ఎన్నికలు లేకుండా చేశారు. కార్పోరేషన్ చేసుకున్న తర్వాత కూడా ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని. ఎవరి ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్నికలను ఆపడం ఎవరి తరం కాదు... ఈ ఎన్నికల వాతావరణంతో పాల్వంచకు పండుగొచ్చినట్లుగా ఉందని సిపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ కూనంనేని సాంబశివరావు అన్నారు.

## జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఖమ్మం ఆధ్వర్యంలో వాకథాన్

"క్యాన్సర్ కు అవగాహనే ప్రధమ చికిత్స"



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా, ఖమ్మంలోని (ఆరోగ్య హాస్పిటల్‌లోని) జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నేడు ప్రజల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు క్యాన్సర్ అవగాహన వాకథాన్ నిర్వహించారు.

# అభివృద్ధి కార్యక్రమాల పూర్తిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అమలు చేయాలన్నారు. సక్సేషన్ దరఖాస్తుల పరిష్కారం వెంట వెంటనే చేయాలన్నారు. 60 రోజులకు పైబడి దరఖాస్తులు ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్ వుండరాదన్నారు. వారంలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం చేసి నివేదికను సమర్పించాలన్నారు. విద్యార్థులకు సంబంధించి జనన, కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీచేసేలా చర్యలు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మంజూరు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. మండలంలో 675 ఇండ్లు మంజూరు కాగా, కేవలం 9 ఇండ్లు మాత్రమే పూర్తి కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి విడతల వారీగా ప్రతి సోమవారం నిధులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభించని ఇండ్ల విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు.

మండలంలో వైద్య, ఆరోగ్య శాఖచే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరగాలన్నారు. ఇడిడి రిజిస్టర్ ప్రకారం ప్రతి కేస్ ఫాలో అప్ చేయాలన్నారు. ఇమ్యునైజేషన్ వంద శాతం జరగాలన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో టిఫా యంత్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. మండలంలోని అంగన్వాడీ కేంద్రాలకు, గ్రామ పంచాయతీలకు భవనాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. ఇజిఎస్ లో 10 లక్షలతో భవనాల నిర్మాణం చేపట్ట వచ్చని, ఈ దిశగా మంజూరులు పొందాలన్నారు. ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు, బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ శాఖలచే చేపడుతున్న అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ చేయాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని సమస్యలు పరిష్కరించాలని అన్నారు. హ్యాండ్ పంప్ ల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. మండలంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. మల్బరీ ప్లాంటేషన్ పెంచాలన్నారు. ఇందిరా మహిళా డెయిరీ విజయవంతం చేయాలన్నారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందిస్తుందని, ఎర్రుపాలెం మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సమీక్ష లో ఎర్రుపాలెం మండల తహశీల్దార్ ఉషా శారద, ఎంపిడివో బి. సురేందర్, వివిధ శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## పాల్వంచకు పండుగొచ్చింది

కార్పోరేషన్ ఎన్నికల సందర్భంగా బుధవారం ఆయన పాల్వంచ వరిధిలోని 35, 39, 42,46,47 డివిజన్లలో విస్తృత ప్రచారం చేశారు. తొలుత 42వ డివిజన్లో టిడిపి అభ్యర్థి గుత్తా వెంకట కృష్ణారావు ఎన్నికల కార్యాలయం, 46,47 డివిజన్ల సిపిఐ అభ్యర్థులు గుర్రం వెంకటేశ్వర్లు, మహ్మద్ జిలానీ బేగంలతో కలిసి పాత పాల్వంచ సెంటర్ ఎన్నికల కార్యాలయాన్ని కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టడంతో పాటు మహిళలు పెద్ద ఎత్తున ఎదురేగి స్వాగతం పలుకుతూ హారతులు ఇచ్చారు. అనంతరం కూనంనేని మాట్లాడుతూ ఎంతో కాలంతర్వాత పాల్వంచ ప్రజల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని, సిపిఐ అభ్యర్థులను ఆశీర్వదించేందుకు వచ్చిన ప్రజలను చూస్తుంటే సారలమ్మ జాతరను తలపిస్తోందన్నారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా ఎన్నికలను అడ్డుకోవాలని చూస్తున్నారని, కానీ కార్పోరేషన్ ఎన్నికలను అడ్డుకోవడం ఎవరితరం కాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాటిచ్చిన ప్రకారం కొత్తగూడెం కార్పోరేషన్ తీసుకొచ్చానని, ఈ కార్పోరేషన్ ద్వారా ఈప్రాంత అభివృద్ధి శరవేగంగా సాగనుందన్నారు. అంతే కాకుండా రూ.500 కోట్లతో పాల్వంచ మీదుగా రెండు బైపాస్ రోడ్లు త్వరలో వేయబోతున్నట్లు చెప్పారు. కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని, వారి గెలుపుతోనే ఈ ప్రాంతాభివృద్ధి పరుగులు పెట్టనుందన్నారు. పేదలకు అండగా ఉండేది ఎర్రజెండాలనే అని, కంకికొడవలి గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు. ఈ ఎన్నికల్లో కొందరు డబ్బులు వెదజల్లి వ్యవస్థను చిన్నాభిన్నం చేసేందుకు చూస్తున్నారని, ప్రలోబాలకు గురిచేసిందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని, దీనిని మీరంతా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 45వ డివిజన్ ప్రచారంలో భాగంగా గొల్లగూడెంలోని ఆయిల్ మిల్లులో సమావేశాన్ని నిర్వహించారు. టిడిపి సీనియర్ నాయకులు మచ్చ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఈ డివిజన్లో సౌమ్యుడైన అభ్యర్థి గౌతమి కృష్ణ (శివారమకృష్ణ)ని పోటీకి పెట్టామని, ఈ డివిజన్ ప్రజలంతా ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రాంతాలు, కులాలు, మతాల పేరుతో వైశమ్యాలు సృష్టించేందుకు కొందరు కుట్రలు మొదలేసారని, వారి ఉచ్చులో వడకుండా సమస్యలపై సమగ్ర అవగాహన కలిగిన విద్యావంతుడు గౌతమి కృష్ణను గెలిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. అనంతరం 39వ వార్డు అభ్యర్థి మహ్మద్ అస్లామ్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. తొలుత అంబేద్కర్ సెంటర్లో సిపిఐ రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాదంతో కలిసి డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం సబ్ స్టేష్ రోడ్, చాకలి బజార్, టీచర్స్ కాలనీ, గాంధీ నగర్ తదితర కాలనీల్లో ప్రచారా సాగించారు. పాల్వంచలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పసుపు, ఎర్రజెండాలు రెపరెపలాడాయి. వేలాది మంది కార్యకర్తలు, అభిమానులు, సన్నిహితులు ఆయా డివిజన్ల అభ్యర్థుల గెలుపుకోసం కదలివచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ పట్టణ, మండల కార్యదర్శులు అడుసుమిల్లి సాయిబాబా, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, వైఎస్ గిరి, శనగారపు శ్రీనివాసరావు, వైవి వెంకట రామయ్య, పెద్ద వెంకట రామయ్య, మన్యం వెంకన్న, అన్నారపు వెంకటేశ్వర్లు, గౌస్, రెహమాన్, ఖరీమ్స్ మస్తాన్, అల్లి వెంకటేశ్వర్లు, సర్వయ్య, ఆదినారాయణ, కోరే కృష్ణ, టిడిపి నాయకులు కాపా కృష్ణ మోహన్, కళ్యాణం లక్ష్మీ పతి, రత్నాకర్, నల్లమల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

## జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఖమ్మం ఆధ్వర్యంలో వాకథాన్

జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఖమ్మం ఆధ్వర్యంలో వాకథాన్ క్యాన్సర్ చికిత్సలో అవగాహనే మొదటి – అత్యంత ముఖ్యమైన అడుగు అనే బలమైన సందేశం ప్రజలకు చేరాలన్నారు ."క్యాన్సర్ కు అవగాహనే ప్రధమ చికిత్స" అనే నినాదం తో ఈ వాకథాన్ ఉదయం 7:00 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రారంభమై, గవర్నమెంట్ హాస్పిటల్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ వద్ద ముగిసింది. వివిధ వయస్సుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్యాన్సర్ అవగాహనకు తమ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుధాకర్ కొట్లపాటి మాట్లాడుతూౌ ఈ వాకథాన్ ప్రధాన లక్ష్యం ప్రజలకు క్యాన్సర్‌కు సంబంధించిన సాధారణ లక్షణాలు, ప్రమాదకర కారణాలు (=ఱంఎ ఖీఞషీశీతీం), అలాగే తొలిదశలో స్క్రీనింగ్ ఎంత ముఖ్యమో వివరించడం అని తెలిపారు. ఖమ్మం వంటి టియర్–3 నగరాల్లో అవగాహన లోపం మరియు ఆలస్యంగా ఆసుపత్రికి రావడం వల్ల చాలా సందర్భాల్లో క్యాన్సర్ చివరి దశల్లో



గుర్తించబడుతోందన్నారు. ఈ వాకథాన్ ద్వారా తొలిదశ అవగాహన అనేక ప్రాణాలను కాపాడగలదని, కుటుంబాలపై పడే మానసిక , ఆర్థిక భారం తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ఒకప్పుడు క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా భావించబడినప్పటికీ, నేటి ఆధునిక వైద్యంతో తొలిదశలో గుర్తిస్తే చాలా క్యాన్సర్లు పూర్తిగా నయం కావచ్చని తెలిపారు. అయినప్పటికీ, అవగాహనే ఇంకా అతిపెద్ద సవాలుగా ఉందన్నారు. కాబట్టి చిన్న లక్షణాలను కూడా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ నుక్కసాని సుబ్బారావు, సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్.హరీష్ రావూరి, ఆంకోపాథాలజిస్ట్ డాక్టర్



అమృత జి లు మాట్లాడుతూౌజెమ్‌కేర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో ఒకే చోట సంపూర్ణ క్యాన్సర్ చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. ఇక్కడ 4ఐ ట్రూ బీమ్ రేడియేషన్ థెరపీ వంటి ప్రపంచస్థాయి ఆధునిక సాంకేతికతతో పాటు, ఖచ్చితమైన నిర్ధారణకు ఉపయోగపడే అత్యాధునిక ూజు–జు స్కానర్ సౌకర్యం ఉందన్నారు. అనుభవజ్ఞులైన ఆంకాలజీ వైద్య బృందం ఆధునిక మౌలిక వసతులతో, ఖమ్మం మరియు పరిసర జిల్లాల ప్రజలకు ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్సను దగ్గరగా అందించడమే సంస్థ లక్ష్యమని తెలిపారు. మరిన్ని వివరాలకు : సాయి ఉ 96765 87770



## కాంగ్రెసోళ్లు నకిలీగాళ్ళు

పేదింటి బిడ్డ నరేంద్ర మోదీ అని అన్నారు . ఈ ఎన్నికల సందర్భంగా 60 డివిజన్లో బిజెపి పార్టీ తరఫున నుండి 55 మంది అభ్యర్థులను నిలబెట్టడం జరిగిందని తెలిపారు. వీరి విజయం కోసం పలు డివిజన్లో విస్తృత ప్రచారం చేపట్టడం జరిగిందన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా బిజెపి అభ్యర్థులకు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తూ కార్పొరేషన్ పీఠం కూడా దక్కించుకుంటామన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ప్రాంతాల్లో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటుగా అర్హులందరికీ రుణాలు ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రాంతానికి నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి తన వంతుగా సహకారం అందిస్తుందన్నారు. నిరుపేదలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి దీనికి అవసరమయ్యే నిధులను కేంద్రం మంజూరు చేస్తుందన్నారు. పట్టణాల అభివృద్ధికి కేంద్రం నిధులను పుష్కలంగా విడుదల చేస్తుందన్నారు. ముఖ్యంగా సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ కేంద్ర నిధులతోనే జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కేంద్ర ప్రభుత్వం తరఫున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి పనులకు
కేంద్రం నిధులుస్తుంటే ఈ విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం బయటకు చెప్పడం లేదన్నారు. పైపెచ్చు మోడీ ప్రభుత్వాన్ని రేవంత్ సర్కార్ విమర్శించడం పనిగా పెట్టుకుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలకు తూట్లు పొడిచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**– సింగరేణిని బతికిస్తుంది మోడీ ప్రభుత్వమే**

తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి ఉన్న సింగరేణిని బతికిస్తుంది మోడీ ప్రభుత్వమేనని బిజెపి నేత ధర్మారావు స్పష్టం చేశారు. సింగరేణి ప్రాంతంలో అభివృద్ధి కొరకు కేంద్రం నిధులు ఇస్తుందని పేర్కొన్నారు. సింగరేణి అభివృద్ధికి ఒక దిక్కు మోడీ ప్రభుత్వం సహకారం అందిస్తుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ సర్కార్ బ్రష్టు పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తే సింగరేణి మరింత అభివృద్ధి బాట పడుతుందని ధర్మారావు పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉండే నిరుద్యోగ యువతకు రేవంత్ సర్కార్ ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగా కిరణ్,సీనియర్ రాష్ట్ర నాయకులూ జీవీకే మనోహర్ ,మండల అధ్యక్షులు గాంధీ ,నాయకులు విద్యాసాగర్,రాపాక రమేష్ ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విముఖ పోటీలో సిపిఐదే ఘన విజయం



కార్పొరేషన్ పరిధిలోని 57వ డివిజన్ సిపిఐ అభ్యర్థి సహేరా మహమ్మద్, 12వ డివిజన్ అభ్యర్థి పడాల ఆకాంక్ష, 12వ డివిజన్ అభ్యర్థి మంద నాగలక్ష్మి లను గెలిపించాలని కోరుతూ బుధవారం డివిజన్ల పరిధిలో ఇంటింటి ప్రచారం, బస్తి సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ న్యాయమైన డివిజన్ల సంఖ్యతో కలిసి పోటీకి సిపిఐ సిద్ధపడినప్పటికి పొత్తుకు సుముఖత వ్యక్తం చేయకపోవడం సరైంది కాదన్నారు. ప్రజాసమస్యలపై స్పందించేది, వాటి పరిస్కారంకోసం కృషిచేసేది సిపిఐనేనాని, ఎర్ర జెండాను ఇక్కడి ప్రజలు అనాదిగా ఆదరిస్తున్నారన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పోరాటాలు చేసే ఎర్రజెండా అభ్యర్థులను కౌన్సిల్‌కు పంపాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ప్రలోభాలకు లొంగకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే సిపిఐని ఆదరించాలని కోరారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి తమను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కూనంనేని చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడంద్వారా గెలుపును సులభతరం చేసుకోవాలని సిపిఐ అభ్యర్థులకు, నాయకులకు సూచించారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎండి యూసుఫ్, కిలారు ప్రసాద్, పడాల భవాని, నర్సింహా, మల్లేష్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 05, ఫిబ్రవరి 2026

# గ్రామ పంచాయతీ సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి..









దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) – గత మూడు సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా మారిన గ్రామపంచాయతీల ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తూ దమ్మపేట గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే దృఢమైన సంకల్పంతో ఈ గ్రామ ఆడబిడ్డగా ముందుకు దూసుకుపోతున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబును పలువురు గ్రామ పెద్దలు అభినందిస్తున్నారు. గ్రామపంచాయతీలో గతంలో నెలకొన్న మోటారు సమస్యలు త్రాగునీరు కష్టాలు సమస్యలు పునరావృతం కాకుండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నీటి ట్యాంకులను పరిశీలించి మరమ్మతులు చేపిస్తూ గ్రామపంచాయతీ ప్రజల సమస్యల పరిష్కారానికి బాటలు వేస్తూ నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రహదారులు లేని చోట నూతన సీసీ రోడ్లు నిర్మాణానికి నడుం బిగించారు.సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ రోజులలోనే గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మంచినీటి లీకేజీలను గుర్తించి మంచినీటి కలుషితాన్ని అరికట్టారు పట్టణంలోని అతిగా రద్దీగా ఉండే ఎస్ బీ ఐ బజారులో వాహనదారులు ఆ రహదారిలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టి పలువురి వ్యాపారస్తుల అభినందనలు అందుకున్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల బిల్లులలో జరుగుతున్న జాప్యాలను లబ్ధిదారులు సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఒకరోజు వ్యవధిలోనే సమస్యను సంబంధిత క్షేత్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను చెల్లింపులలో ప్రత్యేక దృష్టి సారించి లబ్ధిదారుల సమస్యను పరిష్కరించారు ఇందిరమ్మ బిల్లుల చెల్లింపులలో ఉపాధి హామీ పని జాబ్ కార్డు తప్పనిసరి అని అధికారులు ప్రకటించడంతో లబ్ధిదారులలో గందరగోళం ఏర్పడడంతో సంబంధిత ఉపాధి హామీ అధికారులతో చర్చించి ఇందిరమ్మ 45 మంది లబ్ధిదారులకు జాబ్ కార్డులను పంపిణీ చేశారు పట్టణంలో వర్షాలకు దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేయించి పాదచారుల సమస్యలను పరిష్కరించారు రానున్న ఎండాకాలం నీటి ఎద్దడిని



దృష్టిలో ఉంచుకొని మంచినీరు సరఫరా అయ్యే మెయిన్ నూతన గెట్ వాల్స్ ను అమర్చి త్రాగు నీరు సరఫరా లో సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త లుగా చర్యలు చేపట్టారు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సొంత నిధులలో ఉన్నటువంటి ఎస్సీ సబ్ ప్లాన్ లను అనుసరించి స్థానిక అర్బన్ కాలనీలో 19 లక్షల వ్యాయంతో 4 సీసీ రోడ్లు పోయించారు ఈ క్రమంలోనే స్థానిక గాయత్రీ నగర్ లో రహదారి సమస్యను గుర్తించి ఎమ్మెల్యే నిధుల 4 లక్షల రూపాయలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేశారు పట్టణంలో అరాకొర మిగిలి ఉన్న సిసి రోడ్లను 1,50,000లతో పూర్తి పనులు చేపట్టారు ఆదిలోనే అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు లను పాలకవర్గాన్ని పంచాయతీ ప్రజలు అభినందిస్తున్నారు..

# మహనీయుల ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకాలు





**– జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్.**

కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– మహనీయులు ప్రతిపాదించిన ఆశయాలు, సిద్ధాంతాలే సామాజిక న్యాయం సాధించేందుకు మార్గదర్శకాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు జిల్లా అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో సమానత్వం సాధించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో కీలకమని అన్నారు. కుల సర్వే నిర్వహణతో పాటు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు సమాజంలోని వెనుకబడిన చివరి వ్యక్తికీ తగిన వనరులు, ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం కల్పించేందుకు దోహదపడతాయని తెలిపారు. సామాజిక న్యాయం సాధించాలంటే మహనీయులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అందరి అభ్యున్నతే లక్ష్యంగా మహాత్మ గాంధీ కలలుగన్న "సర్వోదయం" భావన, అణగారిన వర్గాల విద్య, గౌరవం కోసం మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటం, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డా బి.ఆర్. అంబేద్కర్ బోధించిన సామాజిక ప్రజాస్వామ్య విలువలు ప్రతి పౌరునికీ నిరంతర ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ విలువలను ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే సమానత్వం, న్యాయం సాకారమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వివక్ష లేకుండా ప్రతి వ్యక్తిని గౌరవిస్తామని, సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడతామని, ఏ రూపంలోనైనా అన్యాయాన్ని సమర్థించబోమని ప్రతిజ్ఞ చేశారు. దయ, సానుభూతితో సమాజంలోని ప్రతి ఒక్కరినీ చూడడంతో పాటు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం తమ గళాన్ని వినిపిస్తామని తెలిపారు. రాజ్యాంగ సూత్రాలను పరిరక్షిస్తూ, న్యాయమైన, సామరస్యపూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ రాష్ట్రం, భారతదేశ నిర్మాణానికి కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి, కలెక్టరేట్ పరిపాలనాధికారి అనంత రామకృష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సంజీవరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎ. శ్రీనివాస్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, పౌరసరఫరాల శాఖ మేనేజర్ ఎస్. త్రినాథ్ బాబు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీలో భారీ చేరికలు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) – సూర్య(మేజర్ న్యూస్)–కొత్తగూడెం, కార్పొరేషన్ పరిధి, 24వ డివిజన్ లోని చమన్ బస్తి, బర్మాక్యాంపులో మంగళవారం సాయంత్రం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు (మాజీ ఎంపీటీసీ.) దుర్గరాసి వెంకన్న, శీలపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు పైగా సిపిఐ లో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో దుర్గరాశి వెంకన్న మాట్లాడుతూ సీపీఐ పార్టీ చేస్తున్న అభివృద్ధికి కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దఎత్తున చేరినట్లు తెలిపారు. 24వ డివిజన్ లో కార్పొరేటర్ గా పోటీ చేస్తున్న సీపీఐ అభ్యర్థి పొలమూరి ధనలక్ష్మి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 24వ డివిజన్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు నిత్యం అందుబాటులో ఉంటానని పొలమూరి ధనలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు గట్టయ్య, రామయ్య, శేషు, శ్రీనివాసు, వెంకటేశ్వర్లు, అమ్ములు, పూర్ణ, క్రాంతి, శేకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీపీఐ అభ్యర్థి మద్దెల హరిత ను గెలిపించండి.

**– మాజీ ఎంపీటీసీ దుర్గరాశి వెంకన్న**

**– 27వ డివిజన్‌లో సీపీఐ ఇంటింటి ప్రచారం**



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–కొత్తగూడెం కార్పొరేషన్, 27వ డివిజన్‌లో సీపీఐ అద్వర్యంలో తెలుగుదేశం, సీపీఐ పార్టీల మద్దతుతో కార్పొరేటర్ అభ్యర్థి మద్దెల హరిత విజయన్ని కాంక్షిస్తూ ఇంటి ఇంటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 27వ డివిజన్‌కు ఇన్‌చార్జీగా ఉన్న మాజీ ఎంపీటీసీ దుర్గరాశి వెంకన్న, నాయకులు రామనమూర్తి, వంగ వెంకట్ మద్దతుతో ఈ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ అభ్యర్థి మద్దెల హరితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ మహిళలు, యువత, డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, సీరియల్ నంబర్ 3, కంకి––కొడవలి గుర్తుకే మన ఓటు అంటూ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొలమూరి శ్రీనివాస్,వార్డు మెంబర్లు జోగ విశ్వేశ్వరరావు, బొంకూరి క్రాంతి కుమార్, మైనార్టీ నాయకులు ఇమ్రాన్, లక్కీ, డింపు,నరేష్, ఎం. మహేష్, అనిల్, గొర్రె శ్రీను, తోట ప్రసాద్,తదితరులు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు..

**– పది విద్యార్థులకు 22 రోజులు పాటు అల్పాహారం ఏర్పాటు..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నేత తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలను తుమ్మల అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో భారీ కేకును కట్ చేసి తుమ్మల యుగంధర్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని 22 రోజులపాటు అల్పాహారం ఏర్పాటు చేయాలని నిర్ణయించుకొని అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అనుచరుడు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా పేరుగాంచి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రైతు బాంధవుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బాటలోనే ఆయన తనయుడు తుమ్మల యుగంధర్ నడిచి ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు ఈ దిశలోనే తుమ్మల యుగంధర్ పుట్టిన రోజు సందర్భంగా 22 రోజులు పాటు నిరంతరంగా పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో గండగులపల్లి సర్పంచ్ ఈదప్ప, తుమ్మల అభిమాని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి.సత్యనారాయణ, దొడ్డాకుల రాజేశ్వరరావు, కాసాని నాగప్రసాద్, స్థానిక నాయకులు ఎర్రా వసంతరావు, యువ నాయకుడు పైడి సాయికుమార్, బుచ్చిబాబు, జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# అడవుల విధ్వంసంపై జిల్లా అధికారులకు ఫిర్యాదు

**– ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించాలి**

**– రేణుక అక్షర మహిళా మండలి**





మణుగూరు ఆర్ సి ; సూర్య(మేజర్ న్యూస్)–మణుగూరు మండలంలోని కోడి ముత్తయ్య గుంపు , చిన్నరాయిగూడెం ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని. ఈ అక్రమ ఇసుక రవాణా కోసం తమ స్వలాభం కోసమే అడవులను కొన్ని కిలోమీటర్ల మేర నిర్దాక్షణ్యంగా ధ్వంసం చేశారని చెట్లను నరికి జీవ వైవిధ్య నష్టాన్ని గురిచేస్తున్నారని అధికారులు రక్షణ చర్యలు చేపట్టాలని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు డిమాండ్ చేశారు. అడవుల విధ్వశీశంపై జిల్లా కలెక్టర్, జిల్లా అటవీశాఖ అధికారికి మరియు ఐటీడీఏ పి ఓ కి ఫిర్యాదు చేశారు. అసలు ప్రభుత్వ అనుమతులు లేకుండా అడవిని తవ్వే అధికారం మీకు ఎవరు ఇచ్చారని.. మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు తీవ్రంగా ప్రశ్నించారు. బడా ఇసుక కాంట్రాక్టర్లకు అండగా నిలిచి అక్రమాలకు సహకరిస్తున్న అటవీశాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని. లేకపోతే ఇసుక లారీలను అడ్డుకుంటామని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు హెచ్చరించారు.

# మోతీ రామ్ సేవలు మరువ లేనివి.



ఇల్లందు సూర్య రూరల్ (మేజర్ న్యూస్) – విద్యాభివృద్ధి లో మోతీ రామ్ సేవలు మరువ లేనివి, ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందిన ఇల్లందు మండలం యు పి ఎస్ లచ్చ గూడెం ఉపాధ్యాయుడు శ్రీ మోతీ రామ్ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఇల్లందు మండల విద్యాధికారి శ్రీ ఎం. ఉమా శంకర్ ఆకాంక్షించారు. అనారోగ్యంతో అకాల మరణం చెందిన శ్రీ మోతీ రామ్ గృహాన్ని ఈరోజు ఉదయం సందర్శించిన ఆయన మోతీ రామ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. విద్యాభివృద్ధికి మోతీ రామ్ చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ ఒక మంచి ఉపాధ్యాయుడుని కోల్పోవడం తీరని లోటని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–నాలుగు లేబర్ కొడ్లకు కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశ వ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. సార్వత్రిక సమ్మె విజయవంతంకై బుధవారం మండల కేంద్రంలో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో ఒక్క ప్రజా అనుకూల చట్టాలను అమలు చేయకపోగా ప్రజలు వివిధ పోరాటాల రూపంలో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం, మహాత్మా గాంధీ జా తీయం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడమే గొప్ప విజయంగా చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని నాలుగు లేబర్ కొడ్లకు కు వ్యతిరేకంగా బిజెపి ఆలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను, కార్మికుల శ్రమదోపిడిని అరికట్టాలని, పోరాటాల ద్వారానే అవి సాధ్యమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు గడ్డం నగేష్, మెంతిని నగేష్, తాటి కృష్ణ, చేబోతు రవి, సత్తు ధనరాజ్, గడ్డం లాలయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింతా నరసయ్య, చిరంజీవి, విజయరాజు పాల్గొన్నారు.



# ఏఎస్ ఆర్ కాలనీలో శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, సర్పంచ్



భద్రాచలం ఆర్సి సూర్య (మేజర్ న్యూస్ ):–భద్రాచలం పట్టణంలోని అల్లూరి సీతారామరాజు (ఏఎస్ ఆర్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ , ఉప సర్పంచ్ రత్నం కవిత, సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కుంజా ధర్మారావు, కుంజా సంతోష్, సవలం వంశీ, సోడే సావిత్రి, కోడి తులసి, తాటి రుక్మిణి లు ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడారు.. వచ్చే నెల మార్చిలో నిర్వహించబోయే మూడు రోజుల శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను భక్తుల సహకారంతో ఘనంగా, శాంతియుతంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. అలాగే ఈ జాతర ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, యువత తమ సాంప్రదాయ విలువలను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పంచాయతీ వార్డు మెంబర్స్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రమాకాంత్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా కేసు నమోదు చేసిన సీఐ.

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–ఎటువంటి అనుమతులు లేకుండా ఈరోజు తెల్లవారుజామున చింతిరియాల కాలనీ వద్ద గోదావరి నుంచి అక్రమంగా ఇసుకను తీసుకు వస్తున్న ట్రాక్టర్ స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. డ్రైవర్ జ్ఞానేంద్ర రెడ్డి, ఓనర్ చల్ల కిరణ్ పై పి.డి.పి.పీ. యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు సిఐ అశోక్ రెడ్డి తెలియజేశారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను రవాణా చేసినట్లయితే వాహనాన్ని సీజ్ చేసి శాఖ పరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# మంచి ఉన్నంత కాలమే మర్యాద.. లేదంటే యుద్ధమే!

**-శక్తి ఇచ్చారు.. అభివృద్ధి చేసి చూపిస్తా!**
**-ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం**
**: మంత్రి పొంగులేటి**

**ఏదులాపురం మున్సిపాలిటీ సూర్య మేజర్ న్యూస్ :**
"రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.

**రావణ కాష్టాన్ని పారద్రోలారు..**

రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.

**పార్టీ రంగులు చూడబోం..**

పేదరికమే ప్రామాణికంసొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.



**పెద్ద కొడుకుగా బాధ్యత నాది..**

ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.

**డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పండి**

?ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.





# రెప రెపలా ఎలక్షన్స్ ప్రచారంలో జోరుగా దూసుకుపోతునారు...!

**-బానోత్ నాగేంద్ర ప్రసాద్ ఏదులాపురం మున్సిపాలిటీ 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి**
**-20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ వార్డులో చురుకైన ప్రజా సేవ**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
బానోత్ నాగేంద్ర ప్రసాద్.. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో గల బజార్లలో ఈ పేరు తెలియని వారు లేరంటే అతిశయోక్తి కాదు. వయసులో చిన్నవాడైనప్పటికీ గడిచిన 20 సంవత్సరాలుగా ఆయా ప్రాంతాలలో ఎవరికి ఏ సమస్య వచ్చినా తాను ఉన్నానంటూ ముందుకు వచ్చిసమస్యలను పరిష్కరించడంలో ప్రసాద్ అందరికీ చిరపరిచితుడు. కరోనా కష్ట కాలంలో గాని అంతకు ముందు కానీ-స్వయంగా ఎన్నో లక్ష లాది రూపాయలను వెచ్చించి ప్రజాసేవలో తన ప్రత్యేకతను ప్రసాద్ చాటుకున్నారు. ఏదులాపురం మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన తరుణంలో 5వ వార్డులో అవకాశం రావడంతో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రసాద్ పార్టీ అభ్యర్థిగా ఎంపికై గడిచిన పక్షం రోజులుగా వార్డు పరిధిలో ఇంటింటికి తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ స్థానికుడైన తనకు వార్డు సమస్యల పట్ల ప్రత్యేకమైన అనుభవం ఉందని అధికార పార్టీ కావడంతో ఓటర్లు తనకు హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తద్వారా వార్డును మున్సిపాలిటీ పరిధిలోని స్థానంలో నిలబెడతానని ఓటర్లకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా తాను



అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని వార్డు పరిధిలోని ఓటర్లు ప్రతి ఒక్కరూ ఏ సమస్య వచ్చినా తన వద్దకు వస్తే ఉన్నతాధికారులతో కానీ స్థానిక నేతలతో కానీ మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని ప్రసాదు ఓటర్లకు హామీ ఇస్తున్నారు. వార్డు పరిధిలోని ఓటర్ల నుండి వస్తున్న స్పందనను బట్టి ప్రసాద్ అఖండమైన మెజారిటీతో గెలుపు తథ్యమని వార్డు ప్రజలు భావిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో కిషోర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల తనిఖీ చేశారు

**-ఖమ్మం రూరల్ మండలం**
**-జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి డి.పుల్లయ్య ( డీఏవో ) బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని పలు ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. మండల వ్యవసాయ అధికారి ( ఎంఏవో ) ఉమా నగేష్ తో కలిసి ఆయన మద్దులపల్లి గ్రామంలోని ఎరువుల దుకాణాలను సందర్శించారు. ముఖ్యంగా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఫెర్టిలైజర్ యాప్' ద్వారా యూరియా విక్రయాలు జరుగుతున్న తీరును ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా యాప్ పనితీరు, సాంకేతిక అంశాలపై క్షేత్రస్థాయిలో రైతులతో నేరుగా ముచ్చటించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, యాప్ ద్వారా పారదర్శకంగా విక్రయాలు సాగాలని అధికారులకు మరియు డీలర్లకు ఈ సందర్భంగా సూచించారు.




# బి ఆర్ ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 కుటుంబాలు

**- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే దంపతులు.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి మున్సిపాలిటీలోని 14 వ వార్డ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పింగిలి సామేలు గెలుపు కోసంమున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే మట్టా దంపతులు ఇంటి, ఇంటి కీ వెళ్లి గాంధీ నగర్ కాలనీ లో ప్రచారం నిర్వహించినారు.ఈ ప్రచార కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ తడికమళ్ళ వరలక్ష్మి బి ఆర్ ఎస్ పార్టీ కీ రాజీనామా చేసి 50 కుటుంబాలతో కాంగ్రెస్ పార్టీ లోకి చేరటం జరిగింది,వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్ దంపతులు ఆహ్వానించినారు. వారు మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలోని 23 వార్డు లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ప్రజలు ఆశీస్సులు తో గెలుస్తున్నారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ కృష్ణవీర్ల కళ్యాణ్, ఐ శ్రీను, జొన్నలగడ్డ రమేష్, జీవన్ కుమార్,జీవన్ కుమార్, రహ్మతుల్లా, బాలకృష్ణ, మడికె ప్రసాద్,చిల్లపల్లి బాలకృష్ణ, కంచపూడి రమేష్ ,గాంధీనగర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# 26వ వార్డు ఊపందుకున్న ప్రజల్లో ఎలక్షన్స్ జోరు

- బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- బిఆర్ఎస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- బానోత్ జ్యోతి వైఫ్ ఆఫ్ బాలాజీ అభ్యర్థి



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, అఖిలపక్ష పార్టీల మద్దతుతో 26వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బానోత్ జ్యోతి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 26వ వార్డు అభ్యర్థి బానోత్ జ్యోతి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు శుక్రవారం 26వ వార్డులో లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బానోత్ జ్యోతి నీ బలపరిచిన బిఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ అభివృద్ధిలో పోటీపడి వార్డున్ని అభివృద్ధి చేసుకుందామని, సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూస్తామని ఒక్కసారి కౌన్సిలర్ అవకాశం కల్పిస్తే అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. భారీ ర్యాలీ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డులో సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, నిరంతర విద్యుత్ సరఫరా పై ప్రత్యేక దృష్టి, వీధి దీపాలు, ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ప్రభుత్వ విద్య పై ప్రత్యేక దృష్టి, పాఠశాలల అభివృద్ధి చేయడం, పాఠశాలలో చదివి విద్యార్థులకు నగదు పారితోషికాలు, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసంప్రత్యేక చర్యలు, శాంతి భద్రతల కమిటీలు ఏర్పాటు, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి, పాలేరు ఎమ్మెల్యే, నిర్మాణ కందాల ఉపేందర్ రెడ్డి సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. తమ బిడ్డగా, విద్యావంతులుగా, ఒక సేవకులుగా అవకాశం కల్పించాలని అందరికీ అందుబాటులో ఉంటూ విస్వార్థ సేవ చేస్తామన్నారు. వార్డు ప్రజల ఆశీస్సులు యువత సహకారాన్ని అందించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ శ్రీను, బాలాజీ, కృష్ణ,శ్రీనివాస్ , మూడు శ్రీను, రాజేష్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లచ్చగూడెం పాఠశాల ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**
జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ మండలంలోని లచ్చగూడెం ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా 'ఎవ్రీ చైల్డ్ రీడ్స్' కార్యక్రమం అమలును పరిశీలించారు.విద్యార్థుల ఆంగ్ల పఠనా సామర్థ్యాన్ని పరీక్షించిన అడిషనల్ కలెక్టర్, వారి ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మండల విద్యాశాఖాధికారితో మాట్లాడి, తక్కువ ఫలితాలు సాధిస్తున్న పాఠశాలలపై (లీస్ట్ పెర్ఫార్మింగ్ స్కూల్స్) ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.మండలంలోని అన్ని పాఠశాలల్లో ప్రతి విద్యార్థి చదవగలిగే స్థాయికి చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల విద్యాశాఖాధికారి, కొదుమూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం

**-మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీపాలశెట్టి వెంకట్రావు**







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఒక్క అవకాశం ఇస్తే మధిర మున్సిపాలిటీ 14వ వార్డును అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని అ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీపాళశెట్టి వెంకట్రావు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారంమధిర పట్టణం 14 వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా వంటి అంశాలపై హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. యువత, మహిళలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల తేదీలు దగ్గరపడుతుండటంతో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాల విస్తృతంగా పర్యటించారు.

# స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ బాలిక దినోత్సవ వేడుకలు

**-ఆడపిల్లలు ధైర్యంగా ముందడుగు వేస్తే ఏదైనా సాధించవచ్చు... ఆకాశమే హద్దు - అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, IAS**







**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఖమ్మం IDOC కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గారు హాజరై, బాలికల హక్కులు, రక్షణ, సాధికారతపై అద్భుతమైన సందేశాన్ని అందించారు.చిల్డ్రన్స్ హోమ్ - బాలల సదనం నుంచి వచ్చిన చిన్నారులు వెల్‌కమ్ డాన్స్‌తో ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.కే.జీ.బీ.వి విద్యార్థినులు "గుడ్ టచ్ - బ్యాడ్ టచ్" అంశంపై ప్రదర్శించిన అవగాహన స్కిట్ అందరినీ ఆకట్టుకుని, ఆలోచింపజేసింది.అంగన్‌వాడీ చిన్నారులు నిర్వహించిన వెల్ బేబీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటలు, ఆటలు, జిల్లాలు, రాష్ట్రాల పేర్లు, అధికారుల పేర్లు చెప్పుతూ తమ ప్రతిభను ప్రదర్శించిన విధానం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. ముఖ్యంగా వారి జ్ఞాపకశక్తి అదనపు కలెక్టర్ శ్రీజ మేడంను విశేషంగా ఆకర్షించింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ,' 'ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుండాలి. తల్లిదండ్రులు చిన్ననాటి నుంచే అమ్మాయి--అబ్బాయి అనే తేడా లేకుండా సమాన విలువలు, నైపుణ్యాలు నేర్పాలి. బాల్యదశ నుంచే ధైర్యంగా, బాధ్యతగా జీవితం ఎదుర్కొనేలా మార్గనిర్దేశం చేయాలి. జిల్లాలో చిన్నారి ప్రోగ్రామ్ ద్వారా బాలికల రక్షణకు చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయం" అని ప్రశంసించారు.జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూ ,"బేటీ బచావో -- బేటీ పడావో కేవలం నినాదం కాదు. ఆడపిల్లలను కాపాడుతూ, చదివించి, ఉన్నత స్థాయికి చేర్చడమే మా లక్ష్యం. మా శాఖ ద్వారా ప్రతి బాలికకు భద్రత, రక్షణ, మద్దతు అందిస్తూ వారి లక్ష్య సాధనకు భరోసాగా నిలుస్తాం" అని తెలిపారు.ఈ సందర్భంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ గురుకులాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థినులు ఉత్తేజభరితమైన ప్రసంగాలు చేశారు. వివిధ పాఠశాలల విద్యార్థినుల నృత్యాలు, పాటలు కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చాయి.నిరుపేద కుటుంబానికి చెందిన, తండ్రి లేకుండా తల్లితో కలిసి కష్టాల్లో చదువుతూ ప్రతిభ కనబరుస్తున్న ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాల విద్యార్థిని కే ఐశ్వర్యకు రూ. 10,000ల ప్రోత్సాహక చెక్కును అదనపు కలెక్టర్ శ్రీజ మేడం చేతుల మీదుగా అందజేశారు.ఖమ్మం జిల్లా కేజీబీవీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులకు చదువు, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేశారు.అనంతరం జిల్లా అధికారులు, సీడీపీఓలను జిల్లా సంక్షేమ అధికారి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి గుంటుపల్లి భారతీ రాణి గారు, సభ్యులు శ్రీ లక్ష్మణ్ , అన్ని ప్రాజెక్టుల సీడీపీఓలు బాల త్రిపుర సుందరి, మెహరున్నీసా, దయామణి, కవిత,కమల ప్రియా, వీరబద్రమ్మ, శారదశాంతి, రత్నకుమారి, నవ్యశ్రీ, వివిధ ప్రాజెక్టు ల సూపర్వైజర్లు, GCDO రూబీ డీసీపీఓ విష్ణువందన , సఖి, డీ.వీ యాక్ట్, బాలల సదనం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్, పోషణ అభియాన్, మహిళా శక్తి కేంద్రం కోఆర్డినేటర్ సమీన్, ఇతర అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల నుంచి వచ్చిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మట్ట.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి పట్టణములోని హనుమాన్ నగర్ లో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి డాక్టర్ తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తుమ్మలఅభిమానులుఅధికసంఖ్యలోపాల్గొన్నారు.

## ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కోసం స్థల పరిశీలన



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**
చింతకాని మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కోసం ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ శేఖర్ రెడ్డి బుధవారం చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు తో కలిసి రెండు స్థలాల్ని పరిశీలించారు.ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం కు అనువైన స్థలాన్ని ఎంపిక చేసి త్వరలో పనులను ప్రారంభిస్తామని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్,చింతకాని పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు వార్డు సభ్యులు మాతంగి నాగరాజు కోల నాగేశ్వరావు లగడపాటి సాయి జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి



- సండ్ర వెంకట వీరయ్య ,- బిఆర్ఎస్ సిపిఎం పొత్తు
- బెదిరింపు రాజకీయాలు సాగవు.
- ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య.

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు సంయుక్తంగా బరిలోకి దిగుతున్నాయని సండ్ర స్పష్టం చేశారు. మొత్తం 23 వార్డుల్లో 22 స్థానాల్లో బిఆర్ఎస్, ఒక స్థానంలో సిపిఎం అభ్యర్థి పోటీ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని కులమతాలకు ప్రాధాన్యత ఇస్తూ అభ్యర్థులను ఎంపిక చేశామని, పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి 2వ వార్డులో రెబల్‌గా పోటీ చేస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.గత 15 ఏళ్లలో సత్తుపల్లిని మోడల్ పట్టణంగా తీర్చిదిద్దిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని సండ్ర గుర్తు చేశారు.వైద్యం: 37 కోట్ల వ్యయంతో 100 పడకల ఆసుపత్రిని నిర్మిస్తే, నేటికీ పాత ఆసుపత్రిలోనే వైద్యం అందించడం కాంగ్రెస్ చేతకానితనానికి నిదర్శనం.మౌలిక సదుపాయాలు: పట్టణంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, లైబ్రరీ, అంబేద్కర్ భవన్, షాదీఖానా వంటి నిర్మాణాలు తమ హయాంలోనే జరిగాయన్నారు.రద్దుల ప్రభుత్వం ఇండోర్ స్టేడియం కోసం ?5 కోట్లు మంజూరు చేయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం దానిని రద్దు చేయించడం దుర్మార్గమని మండిపడ్డారు.

### బెదిరింపు రాజకీయాలు సాగవు

ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను కాంగ్రెస్ నేతలు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని సండ్ర ఆరోపించారు. "వ్యాపారాలు సాగనివ్వం.. లారీల్లో గంజాయి పెట్టి కేసులు వేస్తాం" అంటూ బెదిరింపులకు దిగుతున్నారని, ఇలాంటి కొత్త రకమైన వేధింపులను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు."అధికార పార్టీ ఉంటేనే అభివృద్ధి జరుగుతుందనేది అవాస్తవం.. చిత్తశుద్ధి ఉన్న నాయకుడు ఉంటేనే అభివృద్ధి సాధ్యం" అని ఆయన వ్యాఖ్యానించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని, సింగరేణి నిధులు ఏమయ్యాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

# త్వరగా గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చు

- క్యాన్సర్ దినోత్సవ ప్రతిజ్ఞ.
- లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం (ఫిబ్రవరి 4) పురస్కరించుకొని సత్తుపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కాకతీయ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది.లైన్స్ క్లబ్ అధ్యక్షులు గోగడ రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దంత వైద్యనిపుణులు డాక్టర్ రామ్ హరీష్ మాట్లాడుతూ మానవ శరీరంలో శరీరంలోని కణజాలంపై నియంత్రణ లేకుండా పెరిగే వ్యాధి క్యాన్సర్ అన్నారు. క్యాన్సర్ లో రకాలు, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.కారణం లేకుండా బరువు తగ్గడం,దీర్ఘకాలంగా అలసట,జ్వరం తరచూగా రావడం, శరీరంలో గడ్డలు,నొప్పి ఎక్కువ రోజులు తగ్గకపోవడం క్యాన్సర్ లక్షణాలని తెలియ జేశారు. క్యాన్సర్ అవగాహన ప్రతిజ్ఞ. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తానని, ధూమపానం , మద్యపానానికి దూరంగా ఉంటానని .క్యాన్సర్‌పై అవగాహన పెంచేందుకు ప్రయత్నిస్తాని .సమయాను సారంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటానని .క్యాన్సర్ బాధితు లకు సహానుభూతి, మద్దతు అందిస్తానని ఆరోగ్యవంతమైన సమాజం కోసం నా వంతు కృషి చేస్తానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నిర్వాహకులు రమణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పనిచేయని పాత బోరు బావులను బాగు చేయించుతున్న..

**భాగ్యనగర్ తండా సర్పంచ్ హీరాలాల్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి కారేపల్లి ఫిబ్రవరి 4ఊభాగ్యనగర్ తండా గ్రామ పంచాయితీ రెండ వార్డ్లో గత కొద్దీ రోజులుగా పనిచేయని చేతి పంపులను వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి నీటి ఎద్దడి ఉండవద్దని మరమ్మత్తు చేయిస్తున్న భాగ్యనగర్ సర్పంచ్ బానోత్ హీరాలల్,ఈ కార్యక్రమంలో వారి తోపాటు వార్డ్ సభ్యులు గాంధీ, కాంగ్రెస్ నాయకులు రాంచందర్,శ్రీను, అరవింద్,భంగి, పంచాయితీ సిబ్బంది హేంచంద్,మెకానిక్ మోహన్,వెంకటరాం పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించండి

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో నామినేషన్ సజావుగా జరిగిందని, రెబెల్ అభ్యర్థులు అందరికూడా విరమించుకొన్నారని, జిల్లా నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరు సమిష్టిగా కృషి చేయాలని తద్వారా అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయబావుటా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఏదులాపురం మున్సిపాలిటీలో ఒక వార్డు కౌన్సిలర్ ఏకగ్రీవం అయ్యిందని శ్రేణులు అందరు వారి పరిధిలోని ఇంటి ఇంటికి వెళ్లి మన ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను ప్రజలకు వివరించాలనికోరారు. జిల్లాలో చాలా వరకు టీడీపీ,సిపీఐ శ్రేణులతో కలిసి ముందుకు సాగుతున్నామని అన్నారు. మన ప్రజాపాలన అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి సల్పుతున్నారని పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అదేవిధంగా మహిళలను మహా లక్ష్మి లను చేయాలని డ్వాక్రా గ్రూప్ ద్వారా వడ్డీ లేని రుణాలు,రైతులకు గత ప్రభుత్వం అటకెక్కించిన వ్యవసాయ పరికరాల రాయితీ మరలా ప్రవేశపెట్టారని,పేదలకు విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, గురుకులాలలో నాణ్యమైన మెనూ, ఇతర సౌకర్యాల చార్జీలపెంపు, ప్రతి ఒక్కరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రులను మెరుగు పరుస్తున్నారని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి పాటుబడుతున్న ప్రజా పాలన ప్రభుత్వానికి జిల్లా లోని ఐదు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని శ్రేణులు అందరు ఐక్యంగా పని చేయాలని కోరారు.

# చిన్నగోపతిలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



చదువుతో పాటు విద్యార్థులకు సామాజిక సేవాకార్యక్రమాలు పై అవగాహన ఉండాలని స్థానిక సర్పంచ్ సవళ్ల నాగేశ్వరావు సూచించారు.ఖమ్మం కవిత పీజీ కళాశాల ఆధ్వర్యంలో 6రోజులుగా నిర్వహించే జాతీయ సేవ పథకం(ఎన్ఎస్ఎస్) శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని మండలంలోని చిన్నగోపతి గ్రామంలో బుధవారం ప్రారంభించారు.కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యాతిథులుగా సర్పంచ్ నాగేశ్వరావు,పోగ్రాశ్ అధికారి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థుల చేత స్వచభారత్ ,సేవాకార్యక్రమాలు ప్రారంభించారు.ఈసందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జాతీయ సేవ కార్యక్రమం అనేది ఈనాటిది కాదని సేవ కార్యక్రమం వ్యక్తిత్వ వికాసానికి దోహదం పడుతుందన్నారు.గ్రామంలోవారం రోజులుగా చేసే ఎన్ ఎస్ ఎస్ పోగ్రంలో ఎన్నో అనుభవాలు నేర్పుతుందని ప్రభుత్వ పథకాలు,గ్రామ సమస్యలు,పారిశుద్యం,చెట్లు పెంచటం,ఆరోగ్యం,మూఢనమ్మకాల పై అవగాహన కల్పించినప్పుడే విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ పొట్లపల్లి శ్రీనివాసరావు,ఎన్ ఎస్ ఎస్ పోగ్రాం కో- ఆర్డి జానిమియ,రాజేష్,పంచాయితీ కార్యదర్శి పొన్నెకంటి జ్యోతి, చిలుకూరి వీరస్వామి,మాజీ సర్పంచ్ జీడయ్య,వార్డు మెంబర్లు పాల్గొని స్కూల్ లో నాటిన చెట్టుకు తల్లిచెట్టుగా నామకరణం చేసారు.

# గోపాలమిత్ర ఉచిత పశు వైద్యశిబిరం విజయవంతం

**కల్లూరు ఫిబ్రవరి4(సూర్య న్యూస్)**



మండల పరిధి వెన్నవల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత గోపాలమిత్ర పశు వైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ ఖమ్మంపాటి లక్ష్మి, డాక్టర్ మమత సంయుక్తంగా ప్రారంభించారు.ఈ శిబిరంలోని 38 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స , 26 దూడలకు నట్టల నివారణ మందు త్రాగించడం జరిగిందని తెలిపారు. డాక్టర్ మమత మాట్లాడుతూ పశువులు యుక్త వయసుకు వచ్చిన తర్వాత మరియు ఈనిన మూడు నెలల తర్వాత విధిగా ప్రతి 21 రోజులుకు ఎదకు వస్తాయి. రైతులు ఎద లక్షణాలు గుర్తించి 12 గంటల తర్వాత ఎద సూది వేయించాలి. కట్టించిన మూడు నెలల తర్వాత చూడు పరీక్ష చేయించాలి. పశువులు సకాలంలో ఎదకు రాకపోయినా, చూడు నిలవక పోయిన పశువైద్యాధికారిని సంప్రదించి చికిత్స చేయించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమములో వి ఎల్ ఓ శ్రీనివాసరావు గోపాలమిత్రులు రమేష్, కృష్ణ ప్రసాద్, , విజయ్ కుమార్, అప్పారావు, శివ కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

# పదవ తరగతి, ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.**
**-ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతి పెద్ద బహుమతి, -నాణ్యమైన విద్యతో ప్రభుత్వ గురుకులాలకు పెరుగుతున్న ప్రజాదరణ.**
**-తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**
పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఎర్రుపాలెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురు కుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామా జిక న్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, రిపోర్టును ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని అన్నారు. కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. సామాజిక న్యాయం ఉన్న సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వినియోగించుకుంటూ పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన డైట్, కాస్మొటిక్ ఛార్జీలు, ఇతర మౌళిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి డిమాండ్ ఉందని అన్నారు. మంచి విద్యాసంస్థల్లో నేడు పిల్లలు చదువుతున్నా రని, అనేక ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ల్యాబ్, క్రీడలు ఆడేందుకు వసతులు మన గురుకులాల వద్ద ఉన్నాయని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి అవుతుందని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో రిగ్రెట్ ఫీల్ కాకుండా ఉండాలని అన్నారు. చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీనీ 100 శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే 10, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. వెంకటాపురంలో ని సోలార్ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి మండలంలోని ప్రగతి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. జరగాల్సిన ప్రగతి పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. ఏడవ నీటి వనరుల గణాంకాలు మరియు రెండవ జలాశయాల నిర్వహణ నిర్లక్ష్యం వహించిన గ్రామ పరిపాలన అధికారులు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శులు తక్షణమే పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. లేనియెడల వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఏడీఏ. విజయ్, తహసీల్దారు మన్నె. ఉషా శారద , ఎంపిడివో బి. సురేందర్, ఏపీఎం హరినారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,భద్రాచలం టెస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా. రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు వెంకటకృష్ణారావు, ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ సర్పంచులు బొగ్గుల. గోవర్ధన్ రెడ్డి, నంద్రు.అశ్విని, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి.బాబురావు నాయ కులు షేక్.ఇస్మాయిల్, మాజీ సొసైటీ అధ్యక్షుడు వెన్నపూస కృష్ణారెడ్డి పంబి. సాంబశివరావు, రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీనివాసరావు, వివిధ శాఖ అధికారులు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.







# మిషన్ భగీరథ నీటి కుళాయిలను ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్

**-తోట గోవిందమ్మ రామారావు**
**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
కెలిమేకల నారాయణ నగర్, గణేష్ నగర్లి ప్రాంతాలలో ప్రజల దాహార్తిని తీర్చే మిషన్ భగీరథ నీటి కుళాయిలను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు దంపతులు ప్రారంభించారు. కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ మానవ జీవితంలో నిత్యవసరమైనది త్రాగు నీరు అని అటువంటి నీటి పంపులు లేక ఈ ప్రాంతంలో అనేక కుటుంబాలు తమ దాహార్తిని తీర్చే విన్నపానికి చలించి అధికార్లకు అనేక సార్లు విజ్ఞప్తి చేస్తూ ఈరోజు వారి కళ సార్ధకం చేస్తూ ఆ కుటుంబాలకు అవసరమైన నీటి కుళాయిలను ఏర్పాటు చేసి వారితో మమేకమై వారి ఆనందంలో మేము సైతం భాగస్వాముల అవుతూ ఈ నీటి కుళాయిలను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఆనందంగా ఉందని భావోద్వేగంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తోట రామారావు మాట్లాడుతూ వాతావరణ శాఖ,ప్రభుత్వ అధికారులు తెలియపరుస్తున్న అంశం గతంలో కంటే ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రత, ఎండా తాపం ఎక్కువగా ఉండి నీటి అవసరం పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరిస్తున్న తరుణంలోమా డివిజన్లో నీటి కుళాయిలు లేక ఇబ్బంది పడుతున్న పలు పేద,మధ్యతరగతి కుటుంబాలకు అధికారులతో మమేకమై వారిని మెప్పించి మిషన్ భగీరథ నీటి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని. వాటిని ఈరోజు ప్రారంభించు కోవటం చాలా సంతోషకరమైన శుభ పరిణామమని తెలియజేస్తూ మా డివిజన్లో ప్రజా దాహార్తిని తీర్చే ఈ నీటి కుళాయిలను ఏర్పాటు చేయటంలో సహకరించిన ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, యువ నాయకుడు తోట రమేష్,డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, మైనారిటీ నాయకులు బాబా, నిమ్మల నవీన్,శాబసు రమణ, తోకల ప్రభాకర్, యాకూబ్, వరల నాగేశ్వర రావు,వెంకటేశ్వర రావు, మూర్తి,వీఖ కృష్ణ, రెడ్డి,నరసింహారావు, రాము, వీరస్వామి, జూ× బాబు, తదితరులు పాల్గొన్నారు.

# లండన్నుంచి వచ్చి తండ్రి కోసం ప్రచారం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28 డివిజన్ సిపిఐ అభ్యర్థి దండి రంగారావు కోసం లండన్నుంచి వచ్చి కుమారుడు దండి కార్తీక్ బుధవారం ప్రచారం నిర్వహించాడు. తండ్రి, తల్లి, చెల్లితో కలిసి ఆ డివిజన్లోని గడపగడపకు వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నిరంతరం ప్రజల వెన్నెంటే ఉంటూ సేవలనందిస్తున్న తన తండ్రి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరాడు. దీనిపై ఓటర్ల సైతం తన తండ్రి చేస్తున్న సర్వీస్ను కొనియాడారు. తప్పకుండా కంకి-కొడవలి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదిస్తామని పేర్కొంటున్నారు.



# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సూర్య తండా గ్రామ సర్పంచ్..

**-రాందాస్ నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 4ఉః మం డల పరిధిలోని సూర్య తండా గ్రామ పంచాయతీ లో పనికి ఆహార పథకం ఉపాధి హామీ పనులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్నవాళ్లు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని పనులు చేసి వారి కుటుంబ పోషణకు అవసరమయ్యే డబ్బును ఉపయోగించుకోవాలని గ్రామ సర్పంచ్ రాందాస్ నాయక్ అన్నారు. సూర్య తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ రాందాస్ పంచాయతీ సెక్రెటరీ భార్గవి తేజ ఏ పి ఎం సార్ టిఏ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నేత తుమ్మల యుగంధర్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ లింగాల రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నూరేళ్లు ఆరోగ్యంగా ఆనందంగా ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తుమ్మల యుగంధర్ ని లింగాల రవికుమార్ శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు



# ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**







ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )-ఆళ్లపల్లి మండల పరిధిలోని రామంజగూడెం గ్రామం వైపు వెళ్తున్న ట్రాక్టర్ మూల టర్నింగ్ వద్ద అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాద సమయంలో ట్రాక్టర్ ఇంజన్ డ్రైవర్‌పై పడిపోవడంతో ఆయన తీవ్రంగా ఇరుక్కుపోయారు.ఆ సమయంలో అక్కడ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇదే సమయంలో మార్గం వెంబడి మండల కేంద్రానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రమాదాన్ని గమనించి వెంటనే వాహనం ఆపి ఘటనాస్థలానికి చేరుకున్నారు. వెంటనే జేసీబీని పిలిపించి, స్వయంగా పర్యవేక్షిస్తూ ట్రాక్టర్ కింద ఇరుక్కున్న పడిగ సూర్య ప్రకాష్ డ్రైవర్‌ను బయటకు తీసేందుకు సహాయక చర్యలు చేపట్టారు.అనంతరం 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, గాయపడిన డ్రైవర్‌ను ఆస్పత్రికి తరలించారు. సమయానికి మాజీ ఎమ్మెల్యే అక్కడికి చేరుకొని సహాయం చేయకపోయి ఉంటే ప్రాణాపాయం తప్పేదికాదని స్థానికులు పేర్కొన్నారు. దేవుడు పంపిన దూతలా ఆయన స్పందించారని స్థానికులు ప్రశంసలు కురిపించారు.

## ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ముత్యాలరావు



అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్:)-అశ్వాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా (ఎంపీడీవో) ముత్యాలరావు బుధవారం ఇన్‌చార్జ్ అధికారిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం అశ్వాపురంలో పనిచేస్తున్న ఎంపీడీవో రవీంద్రప్రసాద్ మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన నేపథ్యంలో, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ముత్యాలరావు ఇన్‌చార్జ్ ఎంపీడీవోగా కొనసాగుతారని జిల్లా పరిషత్ అధికారులు తెలియజేశారు.

## ఘనంగా తెలంగాణ సామాజిక దినోత్సవం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లాకావత్ లక్ష్మీ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సామాజిక దినోత్సవ (తెలంగాణ సోషల్ జస్టిస్ డే) వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్ మారగాని అశోక్ లు మహాత్మా గాంధీ, బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు బాపూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 నుండి ఫిబ్రవరి 4వ తేదీ న తెలంగాణ సామాజిక దినోత్సవం గా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందాన్నారు. జనాభా ప్రకారం అందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, పాలన విధానాలు అందరికీ సమానంగా కల్పించడం, వ్యక్తుల మధ్య చట్టపరమైన సమానత్వం తో పాటు సమాజంలో ఉన్న నిర్మాణాత్మక అసమానతలను సరిదిద్దరమే దీని లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్, వార్డు సభ్యులు భూక్య కుమారి, బాణావత్ నాగరాణి, గ్రామస్తులు చల్ల రమేష్, లాకావత్ సత్య, శివ, రాంబాబు, రాములు, వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## పశువుల ట్రెవిస్ స్టాండ్ ను ప్రారంభించిన సర్పంచ్ లాకావత్ లక్ష్మి...

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో బుధవారం పశువుల ట్రెవిస్ స్టాండ్ ను సర్పంచ్ లాకావత్ లక్ష్మి ప్రారంభించారు. ఆమె ఉప సర్పంచ్ మారగాని అశోక్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు సంపద పాడి పెంపకదారులు అభివృద్ధి చెందాలనే సదుద్దేశంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ ట్రెవిస్ స్టాండ్ ను సరఫరా చేశారని, దీనివలన పశువులు అనారోగ్యానికి గురి అయినప్పుడు వైద్యులు చికిత్స చేయడానికి, మేలు రకమైన పశువులను పునరుత్పత్తి లో భాగంగా వీర్య దానం చేయడానికి అనువుగా ఉంటుందని సూచించారు. గ్రామంలోని పాడి రైతులు ఈ పరికరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పఠాన్ యూనిస్ ఖాన్, వార్డు సభ్యులు భూక్య కుమారి, పశు శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు చల్లా రమేష్, లాకావత్ సత్య, కల్లోజు నరసింహ, కృష్ణయ్య, లాకావత్ వెంకటేశ్వర్లు, తదితరులు, పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్

**-ప్రజా ప్రభుత్వం తొనే అభివృద్ధి సాధ్యం:మాజీ ఎంపీటీసీ సతీష్**

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)మండలంలోని కాకర్లలో బుధవారం గ్రామానికి చెందిన ఉదారి రమాదేవి ఇంటి స్లాబ్ నిర్మాణంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్ పాల్గొన్నారు.స్లాబ్ పనులను ప్రారంభించిన అనంతరం సతీష్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలను ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.ప్రజా ప్రభుత్వంతొనే అభివృద్ధి సాధ్యమని,ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు.అర్హులైన వారందరికీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని మాజీ ఎంపీటీసీ సతీష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ బుల్లి,ఉప సర్పంచ్ రాచబంటి కోటేశ్వరరావు,మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుకుమల్లి నవీన్,పాతర్లపాటి వెంకయ్య,సోబ్బని లాలయ్య,ఎరిదేశి వెంకటేష్,కుంటి గొర్ల నాగరాజు,రాము,చల్ల సాంబశివరావు,దాసోజు బ్రహ్మం,చిమట వెంకటేశ్వర్లు,తిరుపతయ్య,కంపసాటి ముక్తేశ్వరరావు,చిన్నపాపారావు, ఉదారి రాము,శ్రీను, గోపరాజు,గోసు నర్సింహా రావు,పదిమల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయంలో.. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం



మణుగూరు ఆర్ సి ;సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా మన రాజ్యాంగం అందించిన అందరికి సమాన హోదా మరియు సమాన అవకాశాలను గురించి తహశీల్దార్ అద్దంకి నరేశ్ గుర్తు చేశారు.ముందుగా మహాత్మా గాంధీ,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి మరియు రాజకీయ కుల సర్వేతోపాటు షెడ్యూల్డు కులాల ఉప-వర్గీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, సమాజంలో వెనుక బడిన ఆఖరి వ్యక్తికి కూడా తగిన వనరులు, ప్రాతినిధ్యం మరియు ఆత్మగౌరవం కల్పించేదిశగా అడుగులు వేశారన్నారు.హక్కులు కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయుల ఆశయాలే మనకు మార్గదర్శకాలన్నారు. అందరి అభ్యున్నతే లక్ష్యంగా మహాత్మాగాంధీ కలగన్న 'సర్వోదయ' నుంచి, అణగారిన వర్గాల విద్య మరియు గౌరవం కోసం మహాత్మాజ్యోతిరావుపూలే చేసిన పోరాటశీ వరకు.. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్ బోధించిన సామాజిక ప్రజాస్వామ్య విలువల వరకుమనందరికి నిరంతర ప్రేరణ అన్నారు.ప్రగతి అనేది ఒక గమ్యంకాదని అది నిరంతర సామాజిక న్యాయపోరాటమని.. ప్రతిభకు అవకాశాలు తోడైనప్పుడు, కులమతాల బేదంలేకుండా ప్రతిఒక్కరూ తమ కలలను సాకారంచేసుకునే సమాజాన్ని మనం నిర్మించాలన్నారు. భారతదేశ అభివృద్ధిలో ప్రతిపౌరుడు భాగస్వామి అయ్యేలా, భారతావని కోసం మన మందరం కలిసికట్టుగా కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు.

## చిన్నారి ఓణీల అలంకార వేడుకలో పాల్గొన్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య..

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామానికి చెందిన బొగ్గు రాము మనవరాలు ఓణీల వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య పాల్గొని వేడుక జరుపుకుంటున్న చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యతో పాటు మాజీ జెడ్పిటిసి ఖమ్మం ఉమ్మడి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు అమర్లపూడి రాము, మాల మహానాడు సంఘం నాయకులు బొజ్జా రమేష్, బొల్లికొండ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు..



## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - డీఎస్పీ వి.రవీందర్ రెడ్డి

- డిజిటల్ అరెస్టులు అంతా మోసం
- అవగాహన ఉంటే..ఆపదలు నివారించొచ్చు








మణుగూరు ఆర్ సి;, సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) – సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని.. అవగాహన ఉంటే వచ్చే ఆపదలను నివారించవచ్చని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్ రెడ్డి అన్నారు.బుధవారం సైబర్ జాగృక్త దివస్ సందర్భంగా సింగరేణి పి కె ఓ సి–2 క్యాంటీన్ లో సింగరేణి కార్మికులకు సైబర్ నేరాలు,మోసాల పట్ల అవగాహన కల్పించారు. సింగరేణిలో బెట్టింగులతో పాటు ఇటీవల సైబర్ క్రైమ్ లు ఎక్కువ కావడం వల్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.వాట్సాప్ ల ద్వారా అధికంగా వచ్చే లింకులు ఓపెన్ చేయడం వల్ల అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు.మీ అకౌంట్ లలో ఉన్న నగదు మాయమౌతున్న తరుణంలో మరో అకౌంట్ ను కూడా ఓపెన్ చేసుకుని లావాదేవీలు జాగ్రత్తగా జరుకోవాలన్నారు.గత పది సంవత్సరాలుగా సెల్ ఫోన్ వినియోగం విపరీతంగా పెరిగి మన జీవితంలో ఒక భాగంగా మారిందని..టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందినా మంచీ, చెడూ రెండూ ఉంటాయన్నారు. మొబైల్ ఫోన్ ఒకసారి ఇంటర్నెట్ కనెక్ట్ అయి ఉంటే ఎక్కడో ఉన్న సైబర్ నేరగాళ్లు మన ఎకౌంట్ లలో అమౌంట్ ఖాళీ చేసే అవకాశం ఉందని..ఎటువంటి లింక్స్ వచ్చినా వాటిని ఓపెన్ చేయవద్దని...సంబంధం లేని వ్యక్తులు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయవద్దని కోరారు.పిల్లలకు ఫోన్లు ఇచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి.గేమ్స్ ఆడేటప్పుడు వచ్చే లింకులు ఓపెన్ చేస్తే సైబర్ నేరగాళ్లు మన జేబులు ఖాళీ చేస్తారన్నారు.అత్యాశ వల్ల కూడా చాలామంది అనేకమంది చదువుకున్న వాళ్ళు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని ఎట్టి పరిస్థితుల్లో కూడా మీరు ఎక్కువ డబ్బులు ఆశ చూపించే గ్రూపులతో జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు.సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930 కి ఫోన్ చేసి సైబర్ పోలీసులకు సమాచారం ఇస్తే వెంటనే సైబర్ పోలీసులు చర్యలు తీసుకుంటారన్నారు. డిజిటల్ అరెస్టు అనేది ఎక్కడా లేదని.ఎవరైనా ఫోన్ చేసి కేసులు అయ్యాయి.. వారెంట్ ఇష్యు అయ్యిందని చెప్పినా కూడా ఎవరూ భయపడకండని..డిజిటల్ అరెస్టు అంతా మోసమన్నారు.తెలియని నంబర్స్ నుండి ఫోన్లు వస్తే వెంటనే డిలీట్ చేయాలని తెలిపారు.మనకు తెలిసిన వ్యక్తి నంబర్ నుండి వాట్సాప్ నుండి ఒక ఫోన్ వస్తుంది.అమౌంట్ కావాలని వచ్చే వాటిని కూడా నమ్మొద్దని డీఎస్పీ తెలిపారు.పెట్టుబడులు పెట్టేటప్పుడు చాలా జాగ్రత్తలు పాటించాలని..తెలియని వ్యక్తులు ఎవరైనా డబ్బులు ఇస్తాను..మా బంధువులకు,మిత్రులకు పంపమని చెబితే నమ్మవద్దన్నారు.ఈ రోజుల్లో తెలియని వ్యక్తులకు ఫోన్ చేసుకుని ఇస్తానని చెప్పినా కూడా నమ్మొద్దన్నారు.ఆన్లైన్లో పరిచయమయ్యే వారితో జాగ్రత్తగా ఉండాలడిఎస్పీ తెలిపారు.సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికుల కోసం ప్రత్యేకంగా వారు పని చేసే గనుల వద్దకు వచ్చి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడం పట్ల ఏరియా జిఎం దుర్గం రాం చందర్ సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం సి ఐ పాటి నాగబాబు మాట్లాడుతూ...డబ్బెవరికీ ఊరికే రాదని కష్టపడి సంపాదించుకున్న డబ్బులను జాగ్రత్తగా సేవింగ్స్ చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎస్ ఓ టూ జి ఎం శ్రీనివాస చారి, డిజిఎం పర్సనల్ ఎస్.రమేష్ బాబు, ఎస్సై శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– ఏఐటీయుసి నాయకులు నజీర్ అహ్మద్, దేవరకొండ శంకర్**



ఇల్లందు, సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) –ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తిప్పికొట్టాలని ఏఐటీయుసి నాయకులు కార్మికులను కోరారు.బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలోఏఐటీయుసి రాష్ట్ర సమితి సభ్యులు దేవరకొండ శంకర్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని,దానిలో భాగంగానే ముందు తరాల కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందనీ అన్నారు. వేతనాల కోడ్ ను 2019 లో, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ 2020 సెప్టెంబర్ లో ప్రతిపక్ష పార్టీల ఎంపీలందరూ వీటిని వ్యతిరేకిస్తూ పార్లమెంటును బైకాట్ చేసిన సందర్భంలో, దేశం మొత్తం కరోనా కష్టకాలంలో ఉండగా పార్లమెంటులో ఆమోదింప చేసుకున్నారని అన్నారు. ఈ దేశ ప్రజల, కార్మికుల సంక్షేమం కంటే, కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే వీరికి ముఖ్యమన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల ఫలితంగా అమలుకు పూనుకోని కేంద్ర ప్రభుత్వం 2025 నవంబర్ లో నోటిఫై చేసి, 2026, ఏప్రిల్ నుండి అమలుకు సిద్ధమవుతుందన్నారు. ఈ లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మిక హక్కులు కాల రాయబడతాయి అన్నారు. వీటిని తిప్పకొట్టవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. లేకపోతే కార్పొరేట్ శక్తులకు కార్మిక వర్గం కట్టు బానిసలుగా తయారయ్యే ప్రమాదం ఉందన్నారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తిప్పి కొట్టాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, బొల్లి కొమరయ్య, షెక్ వలి, దుంపల విజయ్ కుమార్, కృష్ణ, మహ్మద్ అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి నే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తా...

**– ఇంటింటి ప్రచారంలో 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కొండపల్లి సరిత**



ఇల్లందు సూర్య ఆర్సి (మేజర్ న్యూస్) –వార్డు అభివృద్ధినే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తారని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండపల్లి సరిత అన్నారు. బుధవారం నాడు ఆమె ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గత ఎన్నికల్లో 21వ వార్డు నుండి పోటీచేసి అనుభవం ఆమెకు ఉంది కాబట్టి ఈసారి ఎన్నికల్లో కూడా తనను గెలిపిస్తే వార్డులోని సమస్యలను పరిష్కరించే దిశలో అడుగులు వేస్తానని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్యల సూచనలు, సలహాల మేరకు వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని సరిత అన్నారు. మున్సిపాలిటీ వార్డుల్లో మౌలిక సౌకర్యాలైన మంచినీరు, డ్రైనేజీ, రోడ్ల ను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, ఇందులో భాగంగానే 23 వార్డుల్లో పేరుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.

## నేడు ఇసుక బహిరంగ వేలం.. తహసీల్దార్ రామ్ నరేష్..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని అక్రమంగా రవాణా నిర్వహిస్తూ పట్టుబడిన ఇసుకను నేడు బహిరంగా వేలం వేస్తున్నట్లు స్థానిక తహసీల్దార్ రామ్ నరేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక రెవిన్యూ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించబడుతుందని అన్నారు ఈ క్రమం లోనే ఇసుక ను వేలం లో దక్కించుకున్నవాళ్లు సగం నగదును వెంటనే చెల్లించాలని తెలిపారు మిగిలి ఉన్న సగం నగదును మూడు రోజుల్లో చెల్లించాలని సూచించారు వేలంపాటలో సొంతం చేసుకున్న ఇసుకను పాట పాడుకున్న వారి సొంత ఖర్చులతో ఇసుకను తరలించుకోవాలని తెలిపారు ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరారు.

## మొక్క జొన్న ఎదుగుదల లేక రైతన్న ఆందోళన

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గుండాల మండలంలోని సాయనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్క జొన్న ఎదుగుదల లేక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. విత్తనాలు వేసి రెండు నెలలు గడుస్తున్న మొక్క జొన్న ఎదగకుండా కంకి రాకుండ ఉండటం తో నకిలీ విత్తనాలు రైతులకు ఇస్తున్నారనీ వ్యాపార వర్గాల పై, విత్తనాల కంపెనీల పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నదని దీనిని రైతులు గమనించాలనీ అన్నారు. నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారని దీనిని సంబంధిత అధికారులు అరికట్టి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సాయనపల్లి రైతులు తోలేం సాంబయ్య, తోలేం రామారావు, రమేష్, అనిల్, విష్ణు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# సాంబాయిగూడెంలో ...అక్రమ ఇసుక తవ్వకాలు



**– బిజెపి రాష్ట్ర నేత సీతారామరాజు**

మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్)– సాంబాయిగూడెం గ్రామంలోని గోదావరి నది వద్ద పట్టా భూముల పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు ఆరోపించారు. మండల బిజెపి నాయకులతో కలిసి ఇసుక తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ఒకవైపు సంబంధిత పట్టా భూములు సేద్యం చేస్తుండగా మరోవైపు అదే సర్వే నెంబర్లు తో టిజిఎమ్డీసీ ద్వారా అక్రమంగా అనుమతులు పొంది గోదావరి మధ్యభాగంలో భారీ యంత్రాలతో త్రవ్వకాలు జరపడం వలన లంక భూములు గోదావరి వరదలు వచ్చినప్పుడుపెద్ద ఎత్తున కోతకు గురవుతున్నాయని దీనివలన ఆ ప్రాంతంలో వ్యవసాయం చేసుకునే సన్న.. చిన్న కారు రైతులు వ్యవసాయం చేసుకునే పరిస్థితి లేక ఉపాధి కోల్పోతున్నారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దీనికి ఎన్ ఓ సి ఇచ్చిన రెవెన్యూ అధికారులు, అనుమతులు ఇచ్చిన మైనింగ్ టీజీఎండిసి అధికారుల పైన రైసింగ్ కాంట్రాక్టర్లపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పట్టా బిక్షపతి, జిల్లా నాయకులు కుంజా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళి మోహన్ రాజు, గణపారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ గా మంగీలాల్ నాయక్



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ గా జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ ను నియమించారు.బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మున్సిపాలిటీలో జరిగే ఎన్నికలకు ఇన్చార్జ్ గా మంగీలాల్ నాయక్ ను ప్రకటించారు.వైరా మున్సిపాలిటీ ఎన్నికల ఇన్చార్జ్ గా తనను నియమించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు మంగీలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించి, పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాలోత్ విగ్నేష్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు గోపు రామకృష్ణ నాయుడు, మెంతుల కృష్ణ పాల్గొన్నారు.

## 17వ డివిజన్ బరిలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మోరె రూప



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా మోరె రూప బరిలో నిలిచారు. అధికార దాహంతో డబ్బు రాజకీయాలకు భిన్నంగా ప్రజల కోసం నిజమైన సేవ చేయాలనే లక్ష్యంతో తాను పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, నిత్య నూతన ఆలోచనలతో ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, డివిజన్ అభివృద్ధికి పాటుపడే తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా మోరే రమేష్ మాట్లాడుతూ, గెలిచిన వెంటనే ప్రజలకు నేరుగా ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తామని, రేషన్ సరఫరా, అర్హులైన పింఛన్దారులకు ఇంటింటికి పెన్షన్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, 17వ డివిజన్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తమకు అవకాశం కల్పించాలని కోరారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించండి



ఇల్లందు ,సూర్య (మేజర్ న్యూస్ )–ఈ నెల 11 వ తేదీన జరగనున్న ఇల్లందు మున్సిపాలిటీ ఎన్నికలలో ఇల్లందు పట్టణ ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్నిఆదరించాలని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు డాక్టర్. రవి అన్నారు . టికెట్ ఆశించి భంగపడి స్వతంత్ర అభ్యర్థులుగా (కాంగ్రెస్ రెబెల్స్ )నిలిచిన కాంగ్రెస్ నాయకులు పార్టీ ఆదేశాల మేరకు దయచేసి స్తబ్దంగా వుండి పార్టీ నిర్దేశించిన అభ్యర్థుల గెలుపుకోసం శ్రమించాలని, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వానికి ఉతమిచ్చేలా నాయకులు, కార్యకర్తలు వ్యవహారించాలని, ఎట్టి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి పార్టీకి నష్టం కలిగించవద్దని తెలిపారు .

## తరగతి గది నుంచి బయట ప్రపంచాన్ని చూసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




కొత్తగూడెం కలక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)–తరగతి గదిలో పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా, బయట ప్రపంచంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారాలు ఆలోచించే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయడం ద్వారా తమ ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకురావాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం కీలకమని ఆయన తెలిపారు.భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు మూడు రోజులపాటు నిర్వహించనున్న “ఇన్నోవేషన్, డిజైన్ అండ్ ఎంటర్ప్రెన్యూర్షిప్” బూట్ క్యాంప్ను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు నిత్యజీవితంలో ఎదుర్కొనే సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపేలా ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అలాంటి ప్రాజెక్టులను ఉత్పత్తుల రూపంలోకి తీసుకువచ్చే దిశగా విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ బూట్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ బూట్ క్యాంప్ ద్వారా ఉపాధ్యాయులు పొందిన జ్ఞానం, అనుభవాలను తరగతి గదిలో విద్యార్థులకు అందించి, వారి సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు రూపొందించిన నవకల్పనలను ఉత్పత్తులుగా అభివృద్ధి చేయడంలో వాద్వానీ ఫౌండేషన్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, పీఎం శ్రీ పాఠశాలలు భాగస్వాములుగా వ్యవహరించి విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి నుండి విభం వ్యాస్, వాద్వానీ ఫౌండేషన్ నుండి శ్యామ్, డాక్టర్ హెచ్. శ్రీనివాస్ వరప్రసాద్, అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ భరత్ కృష్ణ, ప్రిన్సిపాల్ రవికుమార్, జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్తో పాటు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల నుండి పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టేకులపల్లి డెకరేషన్, లైటింగ్ సౌండ్ సిస్టం నూతన కమిటీ ఎన్నిక

**– అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి**



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల డెకరేషన్, లైటింగ్, సౌండ్ సిస్టం నూతన కమిటీ ను ఎకగ్రీవంగా బుధవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. డెకరేషన్ యూనియన్ లో 38 మంది సభ్యులు సమావేశంలో ఏర్పాటు చేసుకున్నారు. డెకరేషన్, లైటింగ్, సౌండ్ సిస్టం అధ్యక్షుడిగా గుమ్మడోజు తిరుపతి, ఉపాధ్యక్షుడు గుగులోత్ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈసం రాజేష్, కార్యదర్శి భూక్య కిషన్, కోశాధికారి ఊకే లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు .జాల మురళి, నల్లమాస శంకర్ గౌడ్, ధరవత్ లాలు, మాదే అనిల్ కుమార్, సిలివేరు శ్రీనివాస్, ధరవత్ సురేష్, భూక్య వెంకీ,కుమార్, దొడ్డ వెంకటేశ్ లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ తూము సత్యనారాయణను పరామర్శించిన ప్రెస్ క్లబ్ సభ్యులు

అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్:)–మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తూము సత్యనారాయణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ యశోద హాస్పిటల్లో గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా బుధవారం సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ సభ్యులు నెహ్రూ, దేవేంద్రం, విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, వెంకట్ ఆయనను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# ప్రజలు ఆదరించండి...

**– 15వ డివిజన్ అభివృద్దే నా ధ్యేయం**
**– కాంగ్రెస్ అభ్యర్థి ఆకునూరి సుప్రియ**



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) – కాంగ్రెస్ పార్టీ పెద్దల, నాయకుల అండదండలతో, ప్రజల దీవెనలతో 15వ డివిజన్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి ఆకునూరి సుప్రియ పేర్కొన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 15వ డివిజన్ లోని పలు ఏరియాలలో బుధవారం ఇంటింటి కి తాగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని, కార్పోరేషన్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని అయిన తనను గెలిపిస్తే 15వ డివిజన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన ప్రతి మహిళలకు ఆర్టీసిలో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500లకే గ్యాస్ సిలెండర్ ప్రతి కుటుంబానికి సన్న బియ్యం, రూ.10లక్షల వరకు ఉచిత ఆరోగ్యశ్రీ వంటి పథకాలు అందుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని, సిసిరోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్యం, తాగునీటి, వీధిదీపాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తాను విద్యావంతురాలినని ప్రజల కు సేవ చేయాలనే సంకల్పంతోనే పోటీ చేస్తున్నానన్నారు. ఈ నెల 11న జ రిగే కార్పోరేషన్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

---

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాద్యతగా విధులు నిర్వర్తించాలి

**– ఎస్పీ రోహిత్ రాజు**





కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్ న్యూస్)– మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ తరపున కట్టుదిట్టమైన చర్యలను చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులతో ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ 08 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 04 స్టాటిక్ సర్వేలయన్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు ఈ నెల 11వ తేదీన జరగనున్న ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా మూడు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 101 పోలింగ్ స్థానాలలోని 288 పోలింగ్ కేంద్రాలలో ఈ నెల 11వ తేదీన పోలింగ్ జరగనుంది. ఇందులో సాధారణ పోలింగ్ కేంద్రాలు 148, సున్నితమైన పోలింగ్ కేంద్రాలు 125, 15 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. మున్సిపాలిటీల వారీగా సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహారిస్తూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికల పోటీలో నిలుచున్న అభ్యర్థులు తప్పనిసరిగా సంబంధిత అధికారుల వద్ద నుండి అనుమతులు పొందిన తర్వాతనే తమ ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. అనుమతులు లేనియెడల ఎన్నికల నియమావళి ప్రకారం అట్టి అభ్యర్థులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేసారు. ఓటర్లను ప్రలోభపరిచే విధంగా ఎవరైనా నగదు, మద్యం, ఇతరత్రా సామాగ్రిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సీఐలు ప్రతాప్, కరుణాకర్, ఇంద్రాసేనారెడ్డి, సతీష్, సురేష్, వెంకటేశ్వర్లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## సి.వి. రమణ్ టాలెంట్ టెస్ట్‌లో త్రివేణి విద్యార్థినికి రాష్ట్ర స్థాయి ఘన విజయం



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )– సుచిర్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మక సి.వి. రమణ్ టాలెంట్ టెస్ట్లో కొత్తగూడెం త్రివేణి స్కూల్‌కు చెందిన 6వ తరగతి విద్యార్థిని కె. శ్రేషా రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్ సాధించి విశేష ప్రతిభను చాటింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు సినీ నటుడు శ్రీకాంత్ చేతుల మీదుగా కె. శ్రేషాకు నగదు బహుమతి మరియు ట్రోఫీ అందజేశారు. ఈ అసాధారణ విజయంపై త్రివేణి స్కూల్ డైరెక్టర్లు జి. వీరేంద్ర చౌదరి , జి. జగదీశ్ విద్యార్థినిని అభినందిస్తూ, ఆమెకు ఇది గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో సి.ఆర్.ఓ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని శ్రేషాను ఘనంగా సత్కరించారు. ఈ విజయంతో త్రివేణి స్కూల్ మరోసారి విద్యారంగంలో తన ప్రతిభను చాటిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది.

## ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సత్యభామ





**– ప్రజల ఆదరణతోనే తథ్యం.**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) – కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరుగుతుంది ఎన్నికల్లో భాగంగా 56వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సత్యభామ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో దూసుకెళుతున్నారు. డివిజన్ పరిధిలోని పలు విధుల్లో పాదయాత్ర నిర్వహించడంతోపాటు, ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. ఏ ఇంటికి వెళ్లిన సత్యభామ కు మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి సత్యభామ మాట్లాడుతూ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో తనను తన భర్తను గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వార్డులో ఎప్పటికప్పుడు సమస్యలను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్తూ పరిష్కరించడం జరిగిందన్నారు. 56 డివిజన్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే డివిజన్లోని పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాలను అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# నిత్యం ప్రజల్లో ఉంటా... సమస్యలు పరిష్కరిస్తా..





**-అందుబాటులో ఉండి సేవ చేస్తా... ఆదరించండి**

**-సమస్యల పరిష్కారమే నా ఏకైక అజెండా..**

**- 17వ వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయం --**

**కనపర్తి శ్యామల రాజకుమార్**

**కల్లూరు, ఫిబ్రవరి 4 (సూర్య న్యూస్):**

కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కనపర్తి శ్యామల రాజకుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం కల్లూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో శ్యామల గడపగడపకు వెళ్లి ఓటర్లను కలిసి, కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా 17వ వార్డులోని పలు కాలనీలు, వీధుల్లో పర్యటించిన శ్యామల రాజకుమార్ ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం, పింఛన్లు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేసిన అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవితంలో అజెండా అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్యామల రాజకుమార్ మాట్లాడుతూ నేను మీ మధ్యే ఉండే మనిషిని అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే బాధ్యత నాది. 17వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే నా లక్ష్యం. ప్రజల ఆశీర్వాదంతో కౌన్సిలర్‌గా గెలిచి, వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తాను అని అన్నారు.ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన శ్యామల రాజకుమార్ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు పేరుతో ప్రజలను మభ్యపెట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. సంక్షేమం కాగితాలకే పరిమితమైంది అని ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు మోసం చేశారో, ఎవరు అభివృద్ధి చేశారో వారికి బాగా తెలుసు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని శ్యామల రాజకుమార్ కొనియాడారు."కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి జరిగింది. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి. మిషన్ భగీరథ, డబుల్ బెడ్‌రూమ్, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు వంటి పథకాలు ప్రజల జీవితాలను మార్చాయి. అదే అభివృద్ధి పంథాను కొనసాగించాలంటే గులాబీ జెండాకు ఓటు వేయాలి అని పిలుపునిచ్చారు.17వ వార్డుకు ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతనను గెలిపిస్తే 17వ వార్డుకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహకారంతో ప్రత్యేక అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళ్తానని శ్యామల రాజకుమార్ హామీ ఇచ్చారు.ప్రతి వీధిలో సీసీ రోడ్లు,తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం,డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలపారిశుధ్యంపై ప్రత్యేక దృష్టిపేదలకు ప్రభుత్వ పథకాల పూర్తి లబ్ధి ఇవన్నీ అమలు చేస్తానని తెలిపారు. 17వ వార్డులు క్లీన్ అండ్ గ్రీన్ చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రజల నుంచి విశేష స్పందన శ్యామల రాజకుమార్ చేపట్టిన గడపగడప ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు, యువత, వృద్ధులు పెద్ద ఎత్తున మద్దతు ప్రకటించారు. మన సమస్యలను వినే నాయకుడు కావాలి. మన మధ్యే ఉండే వ్యక్తి కావాలి అంటూ ఓటర్లు తమ మద్దతు తెలిపారు. మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటిసి లక్కినేని రఘు,మాజీ జడ్పీటీసీ మేకల కృష్ణ సహాయ సహకారాలతో గులాబీ గెలుపు ఖాయం అని అంటున్నారు. మొత్తంగా 17వ వార్డులో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని, గులాబీ జెండా ఎగరడం ఎవరూ ఆపలేరని శ్యామల రాజకుమార్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో కారు గుర్తుపై భారీ మెజారిటీతో గెలిచి, వార్డును అభివృద్ధిలో ముందంజలో నిలుపుతానని స్పష్టం చేశారు.

## లండన్నుంచి వచ్చి తండ్రి కోసం ప్రచారం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28 డివిజన్ సిపిఐ అభ్యర్థి దండి రంగారావు కోసం లండన్నుంచి వచ్చి కుమారుడు దండి కార్తీక్ బుధవారం ప్రచారం నిర్వహించాడు. తండ్రి, తల్లి, చెల్లితో కలిసి ఆ డివిజన్లోని గడపగడపకు వెళ్లి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నిరంతరం ప్రజల వెన్నంటే ఉంటూ సేవలనందిస్తున్న తన తండ్రి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని కోరాడు. దీనిపై ఓటర్ల సైతం తన తండ్రి చేస్తున్న సర్వీస్ను కొనియాడారు. తప్పకుండా కంకి-కొడవలి గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదిస్తామని పేర్కొంటున్నారు.

## విద్యాదీక్ష- ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు వినూత్న కార్యక్రమం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :**

స్థానిక జేవిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఉత్తీర్ణతా శాతాన్ని పెంచుటకు రాష్ట్రంలో ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లేనటువంటి విద్యా దీక్ష అను వినూత్న కార్యక్రమానికి బుధవారం శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ గోపి మాట్లాడుతూ విద్యార్థులు 41 రోజులు పాటు క్రమం తప్పకుండా కళాశాలకు హాజరవుతూ సెల్ ఫోన్ వాడకాన్ని తగ్గిస్తూ సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా విద్యా సంవత్సరానికి సంబంధించిన సిలబస్ ను చదివినట్లయితే మంచి ఫలితాలను సాధిస్తారని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుపై దృష్టి సారించి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు.కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు బోధించే పాఠ్యాంశాలను చక్కగా అవగాహన చేసుకుని ఇంటి వద్ద కూడా వాటిని పునఃశ్చరణ చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా విద్యార్థులతో విద్యా దీక్షకు సంబంధించినటువంటి ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ కె పీర్ సాహెబ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నా గెలుపు మీ గెలుపే

**- నాలుగో వార్డ్ నుంచి మార్పుకు సంకేతంగా మేచర్ల నాగరాజు పోటీ**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

మున్సిపల్ ఎన్నికలు అనగానే రాజకీయ పార్టీలు, హామీలు, ఆరోపణలు సాధారణమే. కానీ ఈసారి నాలుగో వార్డ్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన మేచర్ల నాగరాజు మాత్రం భిన్నమైన ఆలోచనలతో ఓటర్ల ముందుకు వచ్చారు.పాలించే వాడికి పట్టం కట్టండి పార్టీలు మారేవారికి కాదు అనే నినాదంతో నిజాయితీ, సేవాభావాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని ప్రజల మద్దతు కోరుతున్నారు.నాగరాజు విద్యావంతుడు మాత్రమే కాదు సమాజ సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తి. డ్రైనేజీ సమస్యలు, రోడ్ల మరమ్మత్తులు, వీధిలైట్ల నిర్వహణ, త్రాగునీటి కొరత వంటి రోజువారీ ప్రజా సమస్యల పై కార్యాచరణతో కూడిన పరిష్కారాలు చూపిస్తున్నారు.కేవలం మౌలిక వసతులకే పరిమితం కాకుండా, నిరుద్యోగ యువత కోసం పోటీ పరీక్షలకు ఉపయోగపడే లైబ్రరీలు, మహిళలకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలువంటి దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను కూడా ప్రకటించారు.విద్యావంతులను ఎన్నుకోండి విడదీసే వారిని కాదు అనే సందేశంతో ప్రజలను చైతన్య పరిచే ప్రయత్నం చేస్తున్నారు. రాజకీయ లాభాలకంటే ప్రజల భవిష్యత్తే తన లక్ష్యమని చెబుతున్న నాగరాజు, గెలిస్తే అది తన విజయం కాదు వార్డ్ ప్రజల విజయమని ధీమాగా చెబుతున్నారు.ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఏసీ ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన వినమ్రంగా కోరుతున్నారు.పార్టీ రాజకీయాలకు అతీతంగా, సేవకు ప్రాధాన్యం ఇచ్చే నాయకత్వం కావాలంటే నాలుగో వార్డ్‌లో మార్పుకు నాగరాజు ఒక అవకాశంగా కనిపిస్తున్నాడు.



## 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు ఎన్నికల వ్యయం సమావేశం




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణంలో బుధవారం 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అవగాహన సదస్సు ,మున్సిపల్ కమీషనర్ నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు . అభ్యర్థుల ఎన్నికల వేయ గరిష్ట పరిమితి 1 లక్ష రూపాయలు. వాళ్లు దాన్ని సంబంధించిన ఏమి ప్రచారం చేసిన ఆ 1 లక్ష రూ ..పరిమితిలోనే ప్రచారం చేయాలి. సభలకి వాహనాలకు వినియోగానికి తప్పనిసరిగా మునిసిపల్ పర్మిషన్ తీసుకోవాలి.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలి. దీనికి సంబంధించిన ముఖ్యమైన నిబంధనలు ఇక్కడ ఉన్నాయి .ఖర్చుల రిజిస్టర్ నిర్వహణ నామినేషన్ వేసినప్పటి నుండి ఫలితాల ప్రకటన వరకు అభ్యర్థి చేసే ప్రతి ఖర్చును విడివిడిగా రిజిస్టర్లో నమోదు చేయాలి.ప్రత్యేక బ్యాంక్ ఖాతా నామినేషన్ వేయడానికి కనీసం ఒక రోజు ముందే అభ్యర్థి తన పేరుతో లేదా ఎన్నికల ఏజెంట్ పేరుతో ఒక ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరవాలి. ఎన్నికల ఖర్చులన్నీ ఈ ఖాతా నుంచే జరగాలి.ఖర్చుల పరిమితి మున్సిపల్ కార్పొరేషన్లు మరియు మున్సిపాలిటీలలో జనాభా ప్రాతిపదికన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన గరిష్ట పరిమితికి లోబడే ఖర్చు చేయాలి.ఖర్చుల వివరాల దాఖలు ఎన్నికల ఫలితాలు వెలువడిన 45 రోజుల ఫార్మాట్లో సంబంధిత అధికారులకు సమర్పించాలి. నిబంధనల ఉల్లంఘన - అనర్హత నిర్ణీత సమయంలోగా ఖర్చుల వివరాలు సమర్పించకపోయినా లేదా నిర్ణీత పరిమితికి మించి ఖర్చు చేసినా, అభ్యర్థిని 3 ఏళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అనర్హుడిగా ప్రకటించవచ్చు. ఖర్చుల రకాలు బహిరంగ సభలు, ప్రచార వాహనాలు, పోస్టర్లు, బ్యానర్లు, సోషల్ మీడియా ప్రకటనలు మరియు టీ/ కాఫీ వంటి చిన్నపాటి ఖర్చులను కూడా రిజిస్టర్లో చూపాలి.మరింత సమాచారం మరియు ఫార్మాట్ల కోసం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక వెబ్సైట్ను సంప్రదించవచ్చు.అభ్యర్థుల ఖర్చును వారి నామినేషన్ సమయంలో సమర్పించాలి ,వారి బ్యాంకు ఖాతాల నుంచే నిర్వహించాలి. వారికి బుక్ లేట్ లను 3 సార్లు తీసుకురావాలి , 5 6 7 తారీకు న అభ్యర్థి లేదా ఆర్థరైజ్డ్ వ్యక్తి తప్పని సరిగా హాజరు పరచాలి. అభ్యర్థులు అడిగిన ప్రతి ప్రశ్నలకు సమాధానం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ టి ఒ టి ఎస్ లు , అకౌంట్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

గురువారం 05 ఫిబ్రవరి 2026

# ఏ బిడ్డా ఇది నా గడ్డ...

- 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలి
- ఏ అధికారం ఉందని మీరు అభివృద్ధి చేస్తారు
- 25 కోట్లు నిధులు మంజూరికి హామీ
-రాష్ట్రంలో నే మోడల్ మున్సిపాలిటీ గా అభివృద్ధి చేస్తా
- ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తా..
-అంతర్గత లింక్ రోడ్లు నిర్మించే బాధ్యత నాదే
- మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి

కల్లూరు ఫిబ్రవరి 4( సూర్య న్యూస్)

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కల్లూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కల్లూరు ఎన్ఎస్పి నుండి కల్లూరు అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు మూడు కిలోమీటర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఇరిగేషన్ శాఖ చైర్మన్ మువ్వా విజయబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ బిడ్డా... ఇది నా అడ్డ అంటూ



ప్రతిపక్షాలను హెచ్చరించారు. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో 20 వార్డులకు 20 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇది నా సొంత మున్సిపాలిటీ అని, ఈ మున్సిపాలిటీ అభివృద్ధి చేసే బాధ్యత నాదే అని ఈ సందర్భంగా అన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఏ అధికారం ఉందని మున్సిపాలిటీ అభివృద్ధి చేని స్తారు. ఓట్లు అడగడానికి వచ్చిన ప్పుడు నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అభివృద్ధి చేయాలంటే అది కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని, అభివృద్ధి చేసే బాధ్యత కూడా నాదే అని ఈ సందర్భంగా అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన 10 రోజుల్లోనే 25 కోట్ల రూపాయలు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తానని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలో గల లింక్ రోడ్లు నిర్మించే బాధ్యత కూడా నాదే అని అన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మకుండా 20 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను హస్తం గుర్తుపై ఓటు వేసి



గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి ,రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్, ఇరిగేషన్ చైర్మన్ మువ్వా. విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ఈ సందర్భంగా కల్లూరు మున్సిపాలిటీ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించే బాధ్యత మనదని ,అభివృద్ధి చేసే బాధ్యత మంత్రి పొంగు లేటి దని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, 20 వార్డులు పరిధి అభ్యర్థులు, మండల నాయ కులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.











## చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలి.....

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
-గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై పిల్లలకు చిన్నతనం నుంచే అవగాహన
-జాతీయ బాలికల దినోత్సవ వేడుకలలో పాల్గోన్న అదనపు కలెక్టర్

ఖమ్మం (సూర్య బ్యూరో):

చిన్నతనం నుంచే పిల్లలకు మంచి విలువలు అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం, మహిళా-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాలిక దినోత్సవ వేడుకల సందర్భంగా బాలల సదనం పిల్లలు స్వాగతం స్వాగతం అంటూ చేసిన నృత్య ప్రదర్శన, ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాజెక్ట్ అంగన్వాడీ పిల్లలు వెల్ బేబీషో ప్రదర్శన ఆకట్టుకొనగా, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై కేజీబీవీ విద్యార్థినులు నాటక ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో చిన్నారి అనే ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి మహిళా-శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దాదాపు 1000 విద్యా సంస్థలలో పర్యటించి పిల్లలకు చిన్నతనంలోనే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించామని అన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై ప్రతి ఇంట్లో పిల్లలకు మనం అవగాహన కల్పించాలని, పిల్లలు ప్రతి విషయం మనతో పంచుకునేలా వారికి స్వేచ్ఛ కల్పించాలని అన్నారు. ఇంట్లో ఉన్న మగ, ఆడపిల్లలకు సమానంగా ఇతరులను ఎలా గౌరవించాలో నేర్పాలని అన్నారు. చిన్నతనం నుంచే సెల్ ఫోన్ పిల్లలకు అలవాటు చేయవద్దని అన్నారు. పిల్లల పెంపకం లోని ప్రతి దశలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ అన్నారు. చిన్నతనం లోనే పిల్లలను క్రమశిక్షణలో పెట్టాలని అన్నారు. పిల్లలకు మంచి చదువుతో పాటు







సంస్కారం కూడా ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉంటుందని అన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచే ఇతరులను గౌరవిస్తూ సమానత్వంతో ఎలా జీవించాలో నేర్పాలన్నారు. పిల్లలు మన ప్రవర్తన నుంచి చాలా నేర్చుకుంటారని, ఇంట్లో మనం సమానత్వం పాటిస్తే పిల్లలు అది చూసి వారు అలాగే జీవిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. మన ఇంట్లో పిల్లల మధ్య ఎటువంటి బేధ భావం చూపించకుండా పెంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై సమావేశంలో అదనపు కలెక్టర్ చర్చించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి వేల్పుల విజేత, సిడబ్ల్యుసి చైర్మన్, ప్రతినిధులు, సిడిపిఓ., డి. హెచ్. ఈ.డబ్ల్యు సమీన్, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం లో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

-మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు

నేలకొండపల్లి సూర్య

మేజర్ న్యూస్





పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ఆదేశించారు.మండలం లోని సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం ను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అమలు చేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని సూచించారు.పదో తరగతి లో నూరు శాతం సాధించేలా కార్యాచరణ ను రూపొందిచినట్లు తెలిపారు.వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమన్వయంతో అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు.పరీక్షల సమయం గడువు దగ్గరకు వస్తున్నందున విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోయేలా వారిలో చైతన్యం నింపాలని సూచించారు.టీషర్ట్ తరగతులు ఆదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.సీఎం కప్పు క్రీడలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా రవికుమార్, ఉపాధ్యాయురాలు సత్యవతి లు ఉన్నారు.

# వైరా మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం..

## -మాజీ మంత్రి పువ్వాడ..









ఖమ్మం (సూర్య బ్యూరో):
బిఆర్ఎస్,సిపిఎం,సిపిఐ అభ్యర్థులను గెలిపించండి..ఖమ్మం ఇంచార్జుల మరియు పోటీ చేసిన కౌన్సిలర్ అభ్యర్థులకు పలు సూచనలు చేసిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..వైరా మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ చైర్మన్ అభ్యర్థిని ప్రకటించి క్లారిటీతో పనిచేస్తున్నామని మిగతా పార్టీలు అంత ధైర్యం చేయలేకపోతున్నామని అన్నారు.ఓటర్లను కన్ఫ్యూజ్ చేయడానికి కొన్ని వార్డులనందు చపాతీ రోలర్ గుర్తులతో కన్ఫ్యూజ్ చేస్తున్నారని అలాంటి ఎత్తు గడలను తిప్పి కొట్టాలని తెలిపారు.కాంగ్రెస్ 25నెలల కాలంలో ప్రజలను మోసం చేసి 6గ్యారంటీలను మంగళం పాడిందని నాట్లకు నాట్లకు మధ్యలో రైతు బందు వేసిన కేసీఆర్ ఇప్పుడు ఓట్లకు ఓట్లకు మధ్యలో రైతు భరోసా వేస్తున్న రేవంత్ అని కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజల్లోకి తీసుకెల్లి బిఆర్ఎస్,సిపిఎం,సిపిఐ అభ్యర్థులను గెలుపునకు కృషి చేయాలని ఇంచార్జులను కోరారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి షేక్ పాషా,పల్లెపు రాము,మరికంటి శివ,గుగులోతు రాము తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంద్రావతి,బానోతు మంజుల,లకావత్ గిరిబాబు,కృష్ణార్జున రావు, విశ్వేశ్వరరావు, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వర్లు,టౌన్ అధ్యక్షుడు సురేష్,సిపిఎం కార్యదర్శి వీరభద్రం,సిపిఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, కార్పొరేటర్లు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ వార్డులో పోటీ నుంచి తప్పుకుంటున్నాం

### -బిఆర్ఎస్ కూటమి అభ్యర్థికేమద్దతుయర్ర బాబు

వైరాసూర్యాఆర్సీ:-
వైరా మున్సిపల్ ఎన్నికల్లో ఐదవ వార్డులో పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి యర్రాబాబు తెలిపారు. ఐదవ వార్డులో బిఆర్ఎస్, సిపిఎం కూటమి అభ్యర్థి కట్టా స్వరూపరాణికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైరా పట్టణ సిపిఐ కార్యకర్తల సమావేశం బుధవారం సిపిఐ మండల కార్యదర్శి యమాల గోపాలరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యర్రాబాబు మాట్లాడుతూ వైరా మున్సిపల్ -ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం కూటమితో సిపిఐకి ఎన్నికల అవగాహన కుదిరిందని ఈ అవగాహనలో భాగంగా 15వ వార్డులో సిపిఐ అభ్యర్థిగా నల్లమోతు శైలజ పోటీ చేస్తుందన్నారు. మిగిలిన 19 వార్డుల్లో బిఆర్ఎస్, సిపిఎం -అభ్యర్థులకు సిపిఐ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఐదవ వార్డులో పోటీ చేస్తున్న మిట్టపల్లి రాఘవరావుకు సిపిఐతో సంబంధం లేదని ఆ వార్డులోని ఓటర్లు బిఆర్ఎస్ అభ్యర్థి కట్టా స్వరూపరాణి కారు



గుర్తుకు ఓటేసి గెలిపించాలని యర్రాబాబు కోరారు. 5వ వార్డులో పోటీ కారణంగా 15వ వార్డులో గెలుపు అవకాశాలపై ప్రభావం చూపుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు యర్రబాబు తెలిపారు స్థానిక పరిస్థితులు పార్టీ జిల్లా సమితి ఆదేశానుసారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. సిపిఐ కార్యకర్తలు వైరా మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం కూటమి -అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని బాబు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి ముటకొండ, పట్టణ నాయకులు గారపాటి అశోక్, దొబ్బల కృష్ణ, రామకృష్ణ, తగరం గురుమూర్తి, ఎస్కె జాని పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఎన్ యు జె ఐ అనుబంధం)

**- టి జె ఎం యు యూనియన్ ఆధ్వర్యములో ఖమ్మం లో జరగ బోయే ఖమ్మం జిల్లా జెనరల్ బాడీ సమావేశానికి జర్నలిస్టులకు ఆహ్వానం.**

**- టి జె ఎం యు యూనియన్ వ్యవస్థాపకులుడరాష్ట్ర అధ్యక్షులు ఒక ప్రకటన విడుదల చేశారు.**

**- వేదిక:- ది 05/02/2026 న గురువారం సి పి ఐ ఎం పార్టీ ఆఫీస్ పక్కన మంచికంటి భవన్ ఖమ్మం నందు ఉదయం 10 గంటలకు నిర్వహించు చున్నాము.**



ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:
కావున జిల్లా వ్యాప్తంగా ఖమ్మం జిల్లా జర్నలిస్టులు, నియోజకవర్గం, వివిధ మండలాల వారు అందరూ తప్పక ండా రాగలరు అని తెలియజేస్తున్నాం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కూడా కొంత మందిని ఈ ఖమ్మం సమావేశానికి హాజరు కావాలని ఆసక్తి కలిగిన జిల్లా కమిటీ వారిని,సభ్యులను కూడా ఆహ్వానించడం జరిగింది.ఈ సమావేశములో ముఖ్య అతిథులుగా సి పి ఐ ఎం పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జర్నలిస్టుల నుద్దేశించి వారి సలహాలు సూచనలు ఇచ్చి ప్రస్తుతం జరుగుతున్న జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై వివరణ ఇచ్చి ప్రసంగిస్తారు.విశిష్ట అతిథి:- గోరెంట్ల జానకి రామయ్య ఏం ఏ ఎల్ ఎల్ బి స్టేట్ లీగల్ అడ్వైజర్ గా హాజరయ్యి మన సమావేశానికి వచ్చి యూనియన్ లో జర్నలిస్టులు కి ఎదురయ్యే పలు అక్రమ కేసులపై ప్రసంగించెదరు. కావున జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఎదురయ్యే పలు సమస్యలు,అక్రిడేషన్ లు,ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు,ఇతరత్ర సమస్యలు,నూతన జిల్లా కమిటీ, నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పలు అంశాలపై చర్చ గోష్టి నిర్వహిస్తున్నట్లు యూనియన్ వ్యవస్థాపక ఁరాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని యూనియన్ కి సహకరించి అందరు కలసి కట్టుగా వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం.ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరు ఒకే పేపర్ పై మీ ఆధార్,మీ సంస్థ ఐడి కార్డ్ జిరాక్స్ తీసుకొని దానితో పాటు మీ పాస్ ఫోటో తీసుకొని రావలెను.

# నీలాద్రి సన్నిధిలో వాటర్ ట్యాంక్ నిర్మాణం

### - పర్యవేక్షించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఎఫ్ ఓ విక్రమ్ సింగ్ జైన్





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....
ఖమ్మం జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అటవిశాఖ డిఎఫ్ఓ విక్రమ్ సింగ్ జైన్ పెనుబల్లి మండలంలోని నీలాద్రిలో పర్యటించారు. నీలాద్రి ఆలయ ప్రాంగణంలో రూ 15 లక్షలు నిధులతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి అటవీ శాఖ అధికారులతో చర్చించారు. ఏకో టూరిజం అభివృద్ధిలో భాగంగా దేవాదాయ శాఖ పరివేక్షణలో అటవీ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్తంగా వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టే విధంగా కార్యచరణ రూపొందించారు. ఈ సందర్భంగా నీలాద్రిస్వర ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఈవో రజనీకుమారి లు ఆలయ మర్యాదలతో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఒ విక్రమ్ సింగ్ లను స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల తాసిల్దార్ వీరభద్ర నాయక్, ఎంపీడీవో అన్నపూర్ణ, అటవీ అధికారులు, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం కాదు.. జనసేవా పండుగ





-తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు..
ఖమ్మంలో జనసంద్రమైన సేవా సంబరాలు
-ఖమ్మం నగరమంతా కాంగ్రెస్ ఉత్సవ వాతావరణం
-అర్ధరాత్రి నుంచే వేడుకలు ప్రారంభం
-డివిజన్ డివిజన్‌కు కేక్ కటింగ్ కార్యక్రమాలు
-మెగా రక్త దాన శిభిరం విజయవంతం.
-వందల మంది రక్త దానం..
-యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల వెల్లువ
-దేవాలయాల్లో,ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు
-ఆసుపత్రులు, అనాథాశ్రమాల్లో సేవా దానం
-ప్రజల గుండెల్లో నిలిచిన తుమ్మల యుగంధర్ పేరు
-ఉత్సవంగా మారిన జన్మదిన వేళ



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. నగరమంతా పండుగ వాతావరణాన్ని తలపించేలా కార్యకలాపాలు కొనసాగాయి. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు నిర్వహించారు. ప్రతి డివిజన్‌లో యువత ఉత్సాహంగా వేడుకలు జరిపారు. తుమ్మల యుగంధర్ పేరుతో నినాదాలు మార్మోగాయి. అభిమానులు భారీగా చేరి జన్మదినాన్ని పండుగలా తీర్చిదిద్దారు. నాయకుడి పట్ల ఉన్న అభిమానాన్ని ప్రజలు ఈ వేడుకల ద్వారా చాటారు. తుమ్మల యుగంధర్ సామాజిక సేవల పట్ల ఉన్న నిబద్ధతను గుర్తు చేశారు. నగరమంతా కాంగ్రెస్ జెండాలతో కళకళలాడింది. తుమ్మల యుగంధర్ జన్మదినం ఖమ్మానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది.

## డివిజన్ డివిజన్‌లో కేక్ కట్

ఖమ్మం నగరంలోని అన్ని డివిజన్లలో తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. యువకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తుమ్మల యువసేన నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగాయి. ప్రతి డివిజన్‌లో పెద్ద కేక్‌లను కట్ చేసి సంబరాలు చేశారు. యువతలో తుమ్మల యుగంధర్ పట్ల ఉన్న అభిమానాన్ని ఇది ప్రతిబింబించింది. నాయకుడి సేవలను గుర్తు చేస్తూ ప్రసంగాలు చేశారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. తుమ్మల యుగంధర్ యువతకు ఆదర్శమని పలువురు అభిప్రాయపడ్డారు. కార్యకర్తల్లో ఉత్సాహం ఉరకలేసింది. జన్మదిన వేడుకలు రాజకీయ ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి.

## ప్రార్థనలతో ఆయురారోగ్య ఆకాంక్ష

తుమ్మల యుగంధర్ ఆయురారోగ్యాలతో ఉండాలని అభిమానులు భగవంతుని ప్రార్థించారు. నగరంలోని అన్ని దేవాలయాలు ప్రార్థనా మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చర్చిలు, మసీదులు సహా అన్ని ప్రార్థన స్థలాల్లో ప్రార్థనలు చేశారు. నాయకుడికి మంచి ఆరోగ్యం ప్రసాదించాలని కోరుకున్నారు. తుమ్మల యుగంధర్ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఆయన దీర్ఘాయుష్షుతో రాజకీయ జీవితంలో మరింత ఎదగాలని కోరారు. ఈ ప్రార్థనలు అభిమానుల ఆత్మీయతను చాటాయి. ప్రజల గుండెల్లో తుమ్మల యుగంధర్ స్థానం ఎంత లోతైనదో స్పష్టమైంది. జన్మదినం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

## ఆసుపత్రుల్లో మానవీయ సేవ

తుమ్మల యుగంధర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో గుర్తు చేశారు. నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో మెగా రక్త దాన శిభిరం యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్యర్యంలో నిర్వహించారు.. వందలమంది యువత రక్త దానం చేశారు వారి అభిమానం ను చాటుకున్నారు.రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. రొట్టెలు అందజేసి మానవీయతను చాటారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు. రోగులు ఈ సేవలను హర్షంతో స్వీకరించారు. తుమ్మల యుగంధర్ ఆలోచనలకు అనుగుణంగా సేవా దృక్పథం కొనసాగిందని తెలిపారు. బాధలో ఉన్నవారికి భరోసా ఇవ్వడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ చర్యలు నాయకుడి మనసు ఎంత విశాలమో చూపించాయి. ప్రజాసేవే రాజకీయ లక్ష్యమని తుమ్మల యుగంధర్ నమ్మకం అని కార్యకర్తలు చెప్పారు. జన్మదినం సేవా దినంగా మారింది.

## అనాథాశ్రమాల్లో దుస్తుల పంపిణీ

ఖమ్మం నగరంలోని అనాథాశ్రమాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయి. ఈ దృశ్యాలు హృదయాలను తాకాయి. అనాథ పిల్లల సంక్షేమంపై తుమ్మల యుగంధర్ చూపే శ్రద్ధను గుర్తు చేశారు. సమాజంలోని బలహీన వర్గాల పట్ల ఆయనకు ఉన్న బాధ్యతను చాటారు. సేవా కార్యక్రమాలే నిజమైన వేడుకలని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. పిల్లలు నాయకుడికి కృతజ్ఞతలు తెలిపారు. తుమ్మల యుగంధర్ పేరు సేవతో ముడిపడిందని స్పష్టం అయింది. జన్మదినం సామాజిక బాధ్యతను గుర్తుచేసింది.

## అన్నదానంతో ప్రజల హృదయాల్లో స్థానం

తుమ్మల యుగంధర్ జన్మదిన సందర్భంగా భారీగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రజలకు భోజనం అందించారు. వందలాది మంది ఈ అన్నదానంలో పాల్గొన్నారు. ఆకలితో ఉన్నవారికి తృప్తినిచ్చేలా ఏర్పాట్లు చేశారు. అన్నదానం మహాదానం అనే భావనను ముందుకు తీసుకొచ్చారు. తుమ్మల యుగంధర్ సేవాభావానికి ఇది నిదర్శనంగా నిలిచింది. నాయకుడి జన్మదినం ప్రజల పండుగగా మారింది. రాజకీయానికి మానవత్వం జోడించిన నేతగా ఆయనను కొనియాడారు. కార్యకర్తలు ఈ కార్యక్రమాలను గర్వంగా నిర్వహించారు. తుమ్మల యుగంధర్ ప్రజల గుండెల్లో మరింత స్థిరపడ్డారు.

## యువతకు ఆదర్శంగా తుమ్మల యుగంధర్

ఖమ్మం నగరంలో జరిగిన వేడుకలు యువతకు ప్రేరణగా నిలిచాయి. తుమ్మల యుగంధర్ నాయకత్వ లక్షణాలను పలువురు ప్రశంసించారు. ప్రజలకు దగ్గరగా ఉండే నేతగా ఆయనను అభివర్ణించారు. సేవ, సమర్పణ, నిబద్ధత ఆయన ప్రత్యేకతలుగా పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి బలమైన స్తంభంగా తుమ్మల యుగంధర్ ఎదిగారని అన్నారు. యువత రాజకీయాల్లో బాధ్యతగా పనిచేయాలని ఆయన చూపే మార్గం ఆదర్శమన్నారు. జన్మదిన వేడుకలు ఆ విశ్వాసాన్ని మరింత బలపరిచాయి. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. తుమ్మల యుగంధర్ భవిష్యత్ రాజకీయ ప్రస్థానంపై ఆశలు వ్యక్తమయ్యాయి. ఖమ్మం ప్రజలు ఆయనతో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.

## సేవతో స్మరణీయమైన జన్మదినం

మొత్తంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు ఖమ్మంలో సేవా సంబరాలుగా నిలిచాయి. రాజకీయ వేడుకలకు భిన్నంగా సామాజిక కోణాన్ని చాటాయి. ప్రజల మన్ననలు పొందే విధంగా కార్యక్రమాలు సాగాయి. కాంగ్రెస్ పార్టీకి ఇది శక్తివంతమైన ప్రదర్శనగా మారింది. తుమ్మల యుగంధర్ పేరు ప్రతి కార్యక్రమంలో ప్రతిధ్వనించింది. నాయకుడి గొప్పతనం ప్రజల మధ్య చర్చనీయాంశమైంది. సేవే నిజమైన రాజకీయమని మరోసారి నిరూపితమైంది. జన్మదినం ప్రజలతో మమేకమయ్యే వేదికగా నిలిచింది. ఖమ్మం నగరానికి ఈ రోజు ప్రత్యేక గుర్తింపునిచ్చింది. తుమ్మల యుగంధర్ జన్మదినం చిరస్మరణీయంగా నిలిచింది.ఈరోజు ఉదయం తుమ్మలగారి క్యాంపు కార్యాలయంలో ని తుమ్మల యుగంధర్ గారికి ఖమ్మం లోని పురోహితులు వచ్చి ఆశీర్వచనాలు ఇచ్చినారు అదేవిధంగా నగరంలోని లక్ష్మీ నరసింహ స్వామి గుట్టమీద మరియు ఖానాపురం లోని అభయ వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో మరియు వీడియోస్ కాలనీలో గల సాయిబాబా మందిరములో మరియు కన్యకా పరమేశ్వరి దేవాలయంలో యుగంధర్ గారు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించినారు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో మెగా రక్త దాన శిభిరం యూత్ కాంగ్రెస్ నాయకులు అధ్యర్యంలో నిర్వహించారు.. వందలమంది యువత రక్త దానం చేశారు వారి అభిమానంను చాటుకున్నారు.తుమ్మలగారి క్యాంపు కార్యాలయంలో ఐ‌ఎన్‌టి‌యు‌సి అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో కూరపాటి ప్రదీప్ గారు యుగంధర్ గారి జన్మ దినం సందర్భంగా ఒక సంవత్సరం పాటు ఐ‌ఎన్‌టి‌యు‌సి ఆటో యూనియన్ కార్మికులకు 50/. రాయితీతో హెల్త్ కార్డ్ లను తుమ్మల యుగంధర్ గారి చేతుల మీదుగా పంపిణీ చేసారు అదేవిధంగా కాల్వవోడు లో నాలం సతీష్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి విచ్చేసి ప్రారంభించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడుతుమ్మల యుగంధర్ గారు ఈ కార్యక్రమంలో జిల్లా మరియు నగర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి-ఎర్రుపాలెంలో 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**ఎర్రుపాలెం, ఫిబ్రవరి- 04సూర్య మేజర్ న్యూస్:**
ఎర్రుపాలెం మండల కేంద్రంలో అత్యాధునిక వైద్య వసతులతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల హెల్త్ కమ్యూనిటీ సెంటర్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి క్షేత్రస్థాయిలో బుధవారం తనిఖీలు చేశారు. నిర్మాణ పనుల పురోగతిని పరిశీలిస్తూ, పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత గడువులో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. నూతన హెల్త్ కమ్యూనిటీ సెంటర్ అందుబాటులోకి వస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. మాతృశిశు సంరక్షణ, అత్యవసర వైద్యం, సాధారణ చికిత్సలు, ల్యాబ్ సేవలు తదితర అన్ని సదుపాయాలు ఈ కేంద్రంలో కల్పించనున్నట్లు తెలిపారు.నిర్మాణ పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, పనుల పురోగతిపై తరచూ నివేదికలు సమర్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, వైద్య శాఖ ఇ ఇ ఉమామహేశ్వర రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్‌కి జన్మదిన శుభాకాంక్షలు

**– జిల్లా కాంగ్రెస్ నాయకులు శేట్టి రంగారావు**



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ పుట్టినరోజు వేడుకలు తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు శేట్టి రంగారావు ఎండి ఖాదర్ బాబు రావూరి సైదుబాబు ఆళ్ళ అంజిరెడ్డి గజ్జల వెంకన్న సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి నల్లమల వేణు నల్లమల ఆనందు నాళం సతీష్ మొదలుగునవారు శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దినదినాభివృద్ధి ఆకాంక్షించారు.

# మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి..

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-రాష్ట్రంలో మొట్టమొదటి ప్రాజెక్ట్.. సమర్థ నిర్వహణతో ఆదర్శంగా నిలవాలి**

**-ఎర్రుపాలెం మండలం రాజుపాలెం లో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. త్వరలో పవర్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. ప్రతిరోజు 12 నుండి 15 వేల ఆదాయం రానున్నదని, ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చు 1.50 కోట్లు కాగా, 2 కోట్ల ఋణం అవసరమని, ఇందులో 85 లక్షల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నిర్వహణ ఖర్చులు పోను మొదటి, రెండు సంవత్సరాలు 4 లక్షలు, మూడవ సంవత్సరం 5 లక్షలు, ప్రతి సంవత్సరం పెరుగుతూ, 11వ సంవత్సరం 10 లక్షలు, 12వ సంవత్సరం 16 లక్షలు, ఇలా 13వ సంవత్సరం నుండి ఋణం తీరగానే 40 లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. 25 సంవత్సరాల వరకు ఆదాయం వస్తుంటుందని, కనీసం నిర్వహణను బట్టి, మరికొన్ని సంవత్సరాలు ఆదాయం రావచ్చని కలెక్టర్ తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యచే నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, డిపిఎం శ్రీనివాస్, ఏపీఎం హరినాథ్, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు వి. జ్యోతి, రత్నకుమారి, రాధ, తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన త్రివేణి పాఠశాల విద్యార్థులు









**ఖమ్మం సూర్య (ఎడ్యుకేషన్):**
సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సి.వి రామన్ యంగ్ జీనియస్ టాలెంట్ టెస్ట్ నందు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన త్రివేణి పాఠశాల విద్యార్థులను హైదరాబాద్ రవీంద్ర భారతి జరిగిన కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. బహుమతి పొందిన వారిలో కే.రిషిత పదవ తరగతి జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించింది, బి పూజ శ్రీ 9వ తరగతిలో జిల్లాస్థాయిలో రెండవ ర్యాంకు సాధించింది, అలాగే యు గౌతమ్ సిద్ధార్ద్ 6వ తరగతిలో జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం జరిగింది.....ఈ ర్యాంకులు సాధించడం పట్ల త్రివేణి పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఎటువంటి టాలెంట్ టెస్ట్ లో నైనా అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తారని, అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధిని సాధిస్తారని, వారు ఈ ర్యాంకులు సాధించడం మాకు ,మా స్కూల్ కి చాలా గర్వకారణంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు పట్ల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి స్పందిస్తూ పిల్లలు ఇంకా ముందు ముందు జరగబోయే అనేక కాంపిటీషన్స్ లో ఇంకా అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని అన్ని రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను సుచిర్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ లయన్ డాక్టర్ కిరణ్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు , దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, అలాగే సినీ ప్రముఖులు హీరో శ్రీకాంత్ శివాజీ రాజా ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థి విద్యార్థులను ఆశీర్వదించారు ముందు ముందు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అటవీ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా జిల్లా అటవీ శాఖ

**-జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్**






**ఖమ్మం (సూర్య బ్యూరో);**
అటవీ గ్రామాల అభివృద్ధి మరియు సంక్షేమమే ధ్యేయంగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, చంద్రయ్యపాలెం వన సంరక్షణ సమితి పరిధిలో విస్తృత క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన, విద్యా, వైద్య రంగాల బలోపేతంపై ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. పర్యటనలోని ముఖ్యాంశాలు:గృహ నిర్మాణం: నిర్మాణంలో ఉన్న నూతన గృహాలను పరిశీలించి, పాత ఇళ్ల మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సి.ఎస్.ఆర్ నిధులతో విద్యా, వైద్యం: పాఠశాలల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌ల ఏర్పాటును పరిశీలించారు. స్కూల్ భవనాలకు అవసరమైన లైట్లు, ఫ్యాన్లు, ఫర్నిచర్ (బెంచీలు, కుర్చీలు) సరఫరాను తనిఖీ చేశారు. గ్రామ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాల కోసం ప్రత్యేక టాయిలెట్ బ్లాక్ నిర్మాణాన్ని పర్యవేక్షించారు. రవాణా , ఉపాధి: వన సంరక్షణ సమితి సభ్యులకు కేటాయించిన ట్రాక్టర్లు, ఆటోల నిర్వహణను సమీక్షించారు. ఈ







వాహనాలు పూర్తిగా సభ్యుల ఆర్థిక ఎదుగుదలకే వినియోగపడాలని స్పష్టం చేశారు. రహదారుల నిర్మాణం: పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టాల్సిన రోడ్డు పనుల అనుమతులపై సమీక్ష నిర్వహించి, జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.?"గ్రామస్తుల సంక్షేమం అటవీ సంరక్షణ రెండూ సమాంతరంగా సాగాలి. అటవీ శాఖ ద్వారా లభించే ప్రతి పథకం అర్హులైన వి.ఎస్.ఎస్ సభ్యులందరికీ అందేలా చూస్తామని జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తెలిపారు అనంతరం వి.ఎస్.ఎస్ సభ్యులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అటవీ శాఖ అధికారులకు ప్రజలకు మధ్య సమన్వయం పెంచడమే లక్ష్యంగా ఈ పర్యటన కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్ తో పాటు సబ్ డివిజనల్ అటవీ అధికారి మంజుల, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత, పలువురు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వన్యప్రాణి సంరక్షణ నిపుణులు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు భీమవరం విద్యార్థి- ఉమా నందిని



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండల పరిధిలోని భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఈనెల 1 వ తారీఖున ఖమ్మం పటేల్ స్టేడియంలో సబ్ జూనియర్ వాలీబాల్ ఎంపికల్లో భీమవరం పాఠశాల నుండి కాశిబోయిన.ఉమానందిని ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుకు ఎంపిక అయినదని,ఈనెల 5 వ తేది నుండి 7 వ తేది వరకు కామారెడ్డి జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలలో పాల్గొంటుందని పాఠశాల ఇంచార్జ్ హెచ్.యం నందిగామ .జ్యోతి,తెలిపారు. ఈ సందర్భంగా ఉమానందిని,పిడి నరాల సాంబశి వారెడ్డిని, సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాఠశాల సిబ్బంది అభినందించారు.

# గెలుపే లక్ష్యంగా బుర్ర మహేష్ ప్రచార హోరు

-7వ వార్డు గుర్రాలపాడులో ఇంటింటికి అభ్యర్థి ప్రచారం

- కాంగ్రెస్ గుర్తుకు ఓటేయండి ప్రచారం



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 7వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బుర్ర మహేష్ ప్రచారం హోరెత్తుతోంది. బుధ వారం గుర్రాలపాడు లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యంగా కాంగ్రెస్ కార్డును ప్రతి ఇంటికీ అందజేస్తూ, గత రెండుఏళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆ రుగ్యారెంటీలను అమలు చేయడం లో ఓటర్లకు వివరిస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కూసుమంచి మాజీ ఎంపీపీ శీను మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియోజకవ ర్గం లో జరగని అభివృద్ధి పనులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చాక రెండు సంవత్సరాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, సన్న బియ్యం, గ్యాస్ సిలిండర్, ఫ్రీ బస్, లాంటి ఆరు గ్యారెంటీలు సంక్షేమ పథకాలను ప్రజలు మరచిపోరు అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో ప్రజల ముందుకు వస్తున్నాం. ప్రచారంలో దూసుకుపోతున్నఅభ్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి బుర్ర మహేష్ స్వయంగా 7వ డివిజన్లో ప్రతి గడపకూ వెళ్లి గత పదేళ్లలో హయాం లో జరిగిన రోడ్లు, డ్రైనేజీలు, మౌలికవసతుల కల్పనను గుర్తు చేస్తునా డివిజన్ అభివృద్ధిపై తమకున్న మైన విజన్ను వివరిస్తూ, కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ప్రచారంలో భాగంగా నాయకులు గోడ పత్రికలను అతికిస్తూ స్థానిక సమస్యలపై ఓటర్లతో చర్చిస్తూ ముందుల సాగుతున్నారు. అభ్యర్థికి లభిస్తున్న స్పందన చూస్తుంటే 7వ డివిజన్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ము ఖ్యనాయకులు, మహిళా విభాగం కర్లపూడి భద్రకాళి, త్రివేణి, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయడం కాయం

-తెలంగాణ తొలి ఉద్యమకారుడు ఇంచార్జ్ దిండిగల రాజేందర్





కల్లూరు, ఫిబ్రవరి 4 (సూర్య న్యూస్) : మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ తెలంగాణ తొలి ఉద్యమకారుడు కల్లూరు ఇన్చార్జి దిండిగల రాజేందర్ అన్నారు. బుధవారం కల్లూరులో మున్సిపాలిటీ లో 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన పాల్గొని గడపగడపకు వెళ్లి ఓటర్లను కారు గుర్తుపై ఓటు వేసి 12వ వార్డు కౌన్సిలర్ ఎండి ఇస్మాయిల్ ను గెలిపించాలని రాజేందర్ అభ్యర్థించినారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఇంచార్జ్ దిండిగల ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు రెండు సంవత్సరాలు నుండి కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అందరిని మోసం చేసి అధికారంలోకి వచ్చిందని, ఎటువంటి అభివృద్ధి చేయలేదని, 6 గ్యారంటీలు పేరట అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులను ఓట్లు అడగడానికి వస్తే ఇచ్చిన హామీలు అమలు చేసి ఓట్ల అడగాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలే ద్వారా గులాబీ జెండా ఎగర బోతుందని ఆయన అన్నారు. 12 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సహాయ సహకారాలతో రెండు కోట్లు విలువ గల స్థలం ఏర్పాటు చేసి 75 లక్షలతో శాధిఖాన ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల ఆరోగ్య దృష్ట్యా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అనేక పల్లె దావా ఖనాలు ఏర్పాటు చేశారని సెంటర్ సహకారంతో రోడ్లు పల్లె దావకాన ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 12వ వార్డ్ కౌన్సిలర్ గా నన్ను గెలిపిస్తే ఇంకా మరింత అభివృద్ధి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కనగాల వెంకట్రావు, కోట ప్రభాకర్, కౌన్సిలర్ అభ్యర్థి ఎండి ఇస్మాయిల్, ఎండి జాకీర్ (నవాబ్) షేక్ జానీ, రంజాన్, ఎస్ కే జానీ, చిన్న బుడే, మాడిశెట్టి బాలరాజు పలువురు పాల్గొన్నారు.

# పేద ఎస్ ఎస్ సి విద్యార్థులకు శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ వరం!

-బాగా చదవండి 2.2 కోట్ల నగదు బహుమతులు గెలుపొందండి

-మండల విద్యాశాఖ అధికారి వెంకట్



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది ఎస్ ఎస్ సి చదువుతున్న విద్యార్థులకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ మిషన్ ఆసరాగా నిలబడిందని బాగా చదివిన విద్యార్థులకు 2.2 కోట్ల నగదు బహుమతులు అందజేస్తుందని మండల విద్యాశాఖ అధికారి వెంకట్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ వెంకటకృష్ణ వెల్లడించారు. బుధవారం మండలంలోని కొమ్మినేపల్లి హైస్కూల్లో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ తలపెట్టిన పదవ తరగతి చదువుకో ... అత్యధిక మార్కులు సాధించి నగదు బహుమతులు గెలుచుకునే కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థుల ఉన్నత చదువులకు ఇది వరం గా మారుతుందని వెల్లడించారు. పేద విద్యార్థుల్లో నిగూఢమైన సృజనాత్మకతను వెలికి తీయడానికి విద్యా రంగాన్ని ప్రోత్సహించడానికి శ్రీరామ్ కంపెనీ మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ లో మన మండల విద్యార్థులు భాగస్వాములు అయి స్టేట్ ఫస్ట్, సెకండ్ గా నిలిచి మండలానికి మంచి పేరు రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేద విద్యార్థులను విద్య రంగాన్ని ప్రోత్సహించడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ గొప్ప ఆవిష్కరణ చేసిందని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాయల బిక్షమయ్య, ఇంచార్జ్ హెచ్ఎం రమ ప్రభ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, కైలాసరావు, భవాని, కవిత, రంజాన్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి కూసంపూడి మాధురి విజయాన్ని కాంక్షిస్తూ డోర్ టు డోర్ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పట్టణంలోని 03 వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కూసంపూడి మాధురి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరిగాయని పేర్కొన్నారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, 100 పడకల ఆసుపత్రి వంటి కీలక ప్రాజెక్టులన్నీ తమ ప్రభుత్వ కాలంలోనే సాధ్యమయ్యాయని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. దళితులకు 12 లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. అలాగే కేసీఆర్ పెంచిన పెన్షన్లు తప్పించి కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏ హామీని అమలు చేయలేదన్నారు. ప్రతి మహిళకు 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో 03వ వార్డు నుంచి పోటీ చేస్తున్న కూసంపూడి మాధురిని కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను సండ్ర వెంకట వీరయ్య విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీ బస్సు లో ప్రయాణికుడు రూ.20 వేల నగదు మాయం...!

**-స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికుల మొత్తం తనిఖీలు**

**-బయటపడకపోవటంతో కోదాడ పోలీసే స్టేషన్ లో**

**-ఫిర్యాదు చేయాలని సూచన**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





వైద్య పరీక్షల నిమ్మిత్తం.... ఖమ్మం హాస్పిటల్ కు వెళ్తున్న ప్రయాణికుడు కు చెందిన నగదు మాయమైయ్యాయి. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రయాణికులను తనీఖీ చేయగా...ఆచూకీ దొరకకపోవటంతో కోదాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవాలని స్థానిక పోలీసులు సూచించారు...వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా, మునగాల మండలం లోని తాడ్వాయి గ్రామానికి చెందిన వి.సైదులు అనే వ్యక్తి బుధవారం ఖమ్మం లో హస్పిటల్ వైద్య పరీక్షల కోసం వచ్చేందుకు కోదాడ నుంచి ఖమ్మం ఆర్టీసీ బస్సు ఎక్కారు.ఆతను వద్ద రూ.20 వేల నగదు ఉన్నాయి.నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం కు రాగానే జెబులో డబ్బులు చూసుకున్నాడు. కానీ జేబులో డబ్బులు కనిపించలేదు. విషయమును కండక్టర్కు చెప్పడంతో బస్సులు నేరుగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొచ్చారు. స్థానిక పోలీసులు విషయం ను తెలుసుకొని ప్రతి ప్రయాణికుడును క్షుణంగా తనిఖీలు చేశారు.బస్సు అంతా గాలించారు.కానీ డబ్బులు మాత్రం దొరకలేదు.దీంతో బాధితులు బోరున విలపించారు.కోదాడ బస్సు ఎక్కి నందుల అక్కడ సూరి ఏమైనా జరిగిందా లేక... జేబులో పర్సు పడిపోయిందా అనే విషయమును కోదాడ బస్సు డిపోలో సీసీ కెమెరాలు పరిశీలించి అక్కడే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని స్థానిక పోలీసులు సూచించడంతో బాధితులు కోదాడలో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు.

# గౌరవ సలహాదారులు నరేంద్ర, వెంకటేశ్వర్లు సూచన మేర తుమ్మల యుగంధ జన్మదిన వేడుకలు









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తుమ్మల యుగేందర్ జన్మ దిన సందర్భంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ తరఫు నుంచి పలు అనాధా శ్రమంలో దుప్పట్లో పండ్లు బిర్యానీ ప్యాకెట్లు పంచడం జరిగినది యూనియన్ తరపు నుంచి పాల్గొన్న సభ్యులు వైస్ ప్రెసిడెంట్ లు అయిన పాషా , వైస్ ప్రెసిడెంట్ గిరి, వైస్ ప్రెసిడెంట్ భద్రం, సెక్రటరీ షేక్ జానీ , ట్రెజరర్ సైదులు , ట్రెజరర్ టు రామ్మూర్తి , జాయింట్ సెక్రటరీ లు నరసింహారావు , జాయింట్ సెక్రెటరీ హనుమంతు, ఈసీ మెంబర్స్ వడ్లకొండ శీను, శ్రీకాంత్, వెంకటేష్ , దిలీప్ , ఫయాజ్ , అంజి , హాలీం , మరియు మిగతా సభ్యులు నవీన్ ,గంగరాజు , రమేష్ , అన్వర్ , మిగతా సభ్యులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ నీటి కుళాయిలను ప్రారంభించిన డివిజన్ కార్పొరేటర్

**-తోట గోవిందమ్మ రామారావు**

**-ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 48వ డివిజన్**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**





కెలిమేకల నారాయణ నగర్, గణేష్ నగర్లి ప్రాంతాలలో ప్రజల దాహార్తిని తీర్చే మిషన్ భగీరథ నీటి కుళాయిలను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు దంపతులు ప్రారంభించారు. కార్పొరేటర్ తోట గోవిందమ్మ మాట్లాడుతూ మానవ జీవితంలో నిత్యవసరమైనది త్రాగు నీరు అని అటువంటి నీటి పంపులు లేక ఈ ప్రాంతంలో అనేక కుటుంబాలు తమ దాహార్తిని తీర్చే విన్నపానికి చలించి అధికార్లకు అనేక సార్లు విజ్ఞప్తి చేస్తూ ఈరోజు వారి కళ సార్ధకం చేస్తూ ఆ కుటుంబాలకు అవసరమైన నీటి కుళాయిలను ఏర్పాటు చేసి వారితో మమేకమై వారి ఆనందంలో మేము సైతం భాగస్వాముల అవుతూ ఈ నీటి కుళాయిలను ప్రారంభించడం మాకు చాలా సంతోషంగా ఆనందంగా ఉందని భావోద్వేగంతో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తోట రామారావు మాట్లాడుతూ వాతావరణ శాఖ,ప్రభుత్వ అధికారులు తెలియపరుస్తున్న అంశం గతంలో కంటే ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రత, ఎండా తాపం ఎక్కువగా ఉండి నీటి అవసరం పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరిస్తున్న తరుణంలోమా డివిజన్లో నీటి కుళాయిలు లేక ఇబ్బంది పడుతున్న పలు పేద,మధ్యతరగతి కుటుంబాలకు అధికారులతో మమేకమై వారిని మెప్పించి మిషన్ భగీరథ నీటి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని. వాటిని ఈరోజు ప్రారంభించు కోవటం చాలా సంతోషకరమైన శుభ పరిణామమని తెలియజేస్తూ మా డివిజన్లో ప్రజా దాహార్తిని తీర్చే ఈ నీటి కుళాయిలను ఏర్పాటు చేయటంలో సహకరించిన ప్రభుత్వ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కౌన్సిల్ సభ్యులు వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షుడు చేతి కృష్ణ, యువ నాయకుడు తోట రమేష్,డివిజన్ బాధ్యుడు కిషన్ నాయక్, మైనారిటీ నాయకులు బాబా, నిమ్మల నవీన్,శాబాసు రమణ, తోకల ప్రభాకర్, యాకూబ్, వరల నాగేశ్వర రావు,వెంకటేశ్వర రావు, మూర్తి,వీఖ కృష్ణ, రెడ్డి,నరసింహారావు, రాము, వీరస్వామి, జూ× బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సూర్య తండా గ్రామ సర్పంచ్..

**-రాందాస్ నాయక్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి ఫిబ్రవరి 4ఊ మండల పరిధిలోని సూర్య తండా గ్రామ పంచాయతీ లో పనికి ఆహార పథకం ఉపాధి హామీ పనులు సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్నవాళ్లు ఉపాధి హామీ పనుల్లో పాల్గొని పనులు చేసి వారి కుటుంబ పోషణకు అవసరమయ్యే డబ్బును ఉపయోగించుకోవాలని గ్రామ సర్పంచ్ రాందాస్ నాయక్ అన్నారు.సూర్య తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ బానోత్ రాందాస్ పంచాయతీ సెక్రెటరీ భార్గవి తేజ ఏ పి ఎం సార్ టిఏ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని పిలుపు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




ఫిబ్రవరి 12 దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టి యు సి ఐ జిల్లా కోశాధికారి శరత్ పిలుపునిచ్చారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ప్రభుత్వం ఒక కలం పోటుతో వాటిని రద్దు చేస్తున్నారని అన్నారు. కార్మిక హక్కులను ఒక్కొక్కటి తొలగిస్తున్నారని అందులో భాగమే 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా మార్చారని శరత్ అన్నారు. ఈ సందర్భంగా పెనుబల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో సమ్మె పోస్టర్స్ ఆవిష్కరించారు. సామాజిక భద్రత చట్టం కార్మికులకు ధీమాను కార్మికుల రక్షణ గాల్లో దీపంగా మార్చేసిందని ఈ తరుణంలో కార్మిక వర్గం మొత్తం కూడా తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉండి ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పాపారావు, రవి, కళ్యాణ్, మరేశ్వరరావు, రావణ, రాంలి, సరోజినీ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నేత తుమ్మల యుగంధర్

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**



బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ లింగాల రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నూరేళ్లు ఆరోగ్యంగా ఆనందంగా ప్రజాసేవలో ముందుకు సాగాలని కోరుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న తుమ్మల యుగంధర్ ని లింగాల రవికుమార్ శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు